# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా





# వసతి లేక సిబ్బంది అవస్థలు...

### రాజేంద్రపాలెం, డౌనూరు పిహెచ్‌సిల్లో పిచ్చి మొక్కలతో భవనాల దుస్థితి

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1:**

కొయ్యూరు మండలం కేంద్రంలో ఉన్న రాజేంద్రపాలెం, పి హెచ్ సి ల్లో వైద్య సిబ్బంది నివాస గృహాలు (క్వార్టర్స్ ) పూర్తిగా శిధిలమై కూలిపోయే పరిస్థితికి చేరాయి. దింతో ఆ పి హెచ్ సి లో క్వార్టర్స్ కొన్ని పూర్తిగా పాడైపోగా, మరికొన్ని పిచ్చిమొక్కలతో నిండిపోయి కులే పరిస్థితికి చేరి దర్శనమిస్తున్నాయి. ఈ పిహెచ్ సి లో పనిచేసే వైద్య సిబ్బంది డాక్టర్,పార్మాశిస్టు, హెచ్ వి లు, ఏఎన్ఎం లతో పాటు ఇతర సిబ్బంది కి అవసరమైన అన్ని నివాస గృహాలు (క్వార్టర్స్ ) ప్రభుత్వం నిర్మించింది.గత పదేళ్లుగా ఎటువంటి మరమ్మత్తులు, చేపట్టాక పోవటంతో దాదాపు కూలిపోయే దశ లోకి చేరాయి.ఉమ్మడి విశాఖ జిల్లా హయాంలో పాడేరు ఐటిడిఏ పరిధిలో దాదాపు ఐదు దశాబ్దాలు క్రితమే కొయ్యూరు మండలం ఏజెన్సీ లో ఉన్న రాజేంద్రపాలెం, డౌనూరు లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. అప్పటిలోనే వైద్య సిబ్బంది స్థానికంగా నివాసముండెందుకు ప్రభుత్వం తగినన్ని క్వార్టర్స్ సౌకర్యం కల్పించింది. దింతో అప్పటి నుండి దాదాపు గత ముప్పై ఐదేళ్ల వరకు వైద్య సిబ్బంది స్థానిక నివాసం ఉండే పరిస్థితి ఉండేది. తధానంతరం పాడైన ఆయా పి హెచ్ సి ల్లో సిబ్బంది క్వార్టర్స్ శిలావస్థకు చేరి కనీసం మరమ్మత్తు కూడా చేపట్టాక పోవటంతో 80శాతం భవనాలు ఏందుకు ఉపయోగపడకుండా పోయాయి. దింతో వైద్య సిబ్బంది స్థానికంగా నివాసం లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత కాలంలో వైద్య పరంగా 50 శాతంపైగా ప్రజలు నిత్య రోగాలకు, ధీర్ఘకాల జబ్బులతో బాధపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ పి (ఔట్ పేటెంట్ )సంఖ్య గణనీయంగా పెరిగిన సంగతి తెలిసిందే. దింతో వైద్య సిబ్బంది పి హెచ్ సి ల వద్ద శిదిలా వస్థకు చేరి నిరూపయోగంగా ఉన్న క్వార్టర్స్ లో ఉండలేక మైదాన ప్రాంతాల నుండి సూదురా గ్రామాల్లో అద్దె ఇళ్ల లో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పరిస్థితి ఏర్పడింది. పి హెచ్ సి ల్లో వైద్య సిబ్బంది ఈ శిధిల నివాస గృహల్లో (క్వార్టర్స్ ) ఉండలేక ప్రజలకు అత్యవసర వేళల్లో సైతం అందు బాటులో లేక ప్రజలు డెలివరీ, ఇతర అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు చెబుతున్నారు. వైద్య సిబ్బంది క్వార్టర్స్ లేక స్థానికంగా నివాస గృహాలు అద్దెకు లభించక అవస్థలుపడుతున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. మరో పక్క వైద్య సిబ్బంది స్థానికంగా లేక మారుమూల నుండి రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నమని అంటున్నారు. ఇప్పటికైన అల్లూరి జిల్లా కలెక్టర్, మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు పూర్తిగా సిద్ధిలావస్థకు చేరి నిరూప యోగంగా ఉన్న డౌనూరు, మండల కేంద్రమైన రాజేంద్రపాలెం పి హెచ్ సి ల్లో, యు చీడి పాలెం పీహెచ్సీలో వైద్య సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా శిధిలావస్థ లో ఉన్న సిబ్బంది. క్వార్టర్స్ ను ఉప యోగంలోకి తెచ్చే విధంగానైనా లేక నూతన క్వార్టర్ భవనాల సౌకర్యమైన కల్పించాలని పలువురు సిబ్బంది, పలు వురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.





### డ్వాక్రా సంఘాలకు రుణాలు

# ఇప్పించడంలో నిర్లక్ష్యం



**వెలుగు సిసి నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న డ్వాక్రా సంఘాలు!**

**వెలుగు సిసి పై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 01**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని వెలుగు సిసి వరలక్ష్మి డ్వాక్రా సంఘాలకు సకాలంలో రుణాలు ఇప్పించకుండా తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆమెపై వెలుగు అధికారులు చర్యలు తీసుకోవాలని పలు డ్వాక్రా సంఘాలతో పాటు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు.గూడెం కొత్త వీధి మండలం వెలుగు సీసీగా పనిచేస్తున్న వరలక్ష్మి మండలంలోని డ్వాక్రా సంఘాలకు సకాలంలో రుణాలు అందించకుండా వారిని పదేపదే తన చుట్టూ తిప్పించుకుంటున్నారని ఇలా చేయడం వలన డ్వాక్రా సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెలుగు సిసి వరలక్ష్మి డ్వాక్రా సంఘాల వద్దకు వచ్చి ప్రతి నెల సమావేశాలు నిర్వహించి సంఘాల పనితీరు పర్యవేక్షించాల్సిన అవసరం ఉన్న అవేమి పట్టించుకోకుండా వెలుగు గూడెం కొత్తవీధి ఆఫీసులోనే ఉంటూ డ్వాక్రా సంఘాలు తన వద్దకు రావాలని హుకుం జారీ చేయడమే కాకుండా డ్వాక్రా సంఘాల సభ్యులపై తీవ్రంగా విడుచుకుపడుతున్నారని మండలంలో వెలుగు కార్యాలయం ద్వారా డ్వాక్రా సంఘాలకు అందాల్సిన పలు రకాల రుణాలు సకాలంలో అందజేయడం లేదని డ్వాక్రా సంఘాల సభ్యులపై దురుసుగా ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని క్లస్టర్ జీతాలు పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఎన్నిసార్లు వెలుగు ఏపీఓ దృష్టికి సమస్య తీసుకువచ్చిన కనీసం ఆయన స్పందించడం లేదని ఇలా అయితే ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తీముల బంధం ప్రాంతానికి చెందిన రెండు డ్వాక్రా సంఘాల సభ్యులు గత కొంతకాలంగా రుణాల కోసం తిరుగుతున్న కనీసం సిసి పట్టించుకోవడంలేదని పదేపదే డ్వాక్రా సంఘ సభ్యులను తన ఇష్టానుసారం తన చుట్టూ తిప్పించుకుంటున్నారని ఈ విషయంపై జిల్లా వెలుగు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అనేక డ్వాక్రా సంఘాల సభ్యులు వెలుగు సిసి వలన అనేక ఇబ్బందులు గురవుతున్నారని స్త్రీ నిధి సిఐఎఫ్ ఆర్ ఎఫ్ హెచ్ డి వంటి రుణాల సౌకర్యం డ్వాక్రా సంఘాలకు కల్పించాల్సి ఉండగా సిసి నిర్లక్ష్య ధోరణితో తన నియంతత్వంతో డ్వాక్రా సంఘాలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు వెలుగు సిసి వరలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై వెలుగు ఏపీఎం ఈశ్వర రావు ను వివరణ కోరగా భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# మళ్లీ మొదలైన దేవుళ్ళ పేరుతో భూ ఆక్రమణ

### 13 వ వార్డు లొ వైసిపి నాయకులకు కొమ్ముకాస్తున్న టిడిపి నాయకులు

### మొన్న అడ్డుకున్నారు నేడు ఒకే అన్నారు









**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 1**

విశాఖ తూర్పు నియోజకవర్గం జోన్ 2 పరిధి 13వ వార్డు లాస్ట్ బస్ స్టాప్ నూకాలమ్మ గుడి వద్ద ఎన్నికల ముందు దేవుళ్ళ పేరిట గుళ్ళు నిర్మించుకునేందుకు ప్రయత్నించుగా జీవీఎంసీ సచివాలయ సిబ్బంది అడ్డుకకుని నిర్మాణాలను తొలగించారు.ఎన్నికల సమయం లో అప్పటి తూర్పు వైసిపి ఇంచార్జ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సహకరించారు."దేవుళ్ళ పేరట భూ ఆక్రమణ"పేరిట పెన్ పవర్ పత్రికలో వార్త ప్రచురించడం జరిగింది.ఆ సమయంలో స్థానిక టిడిపి నాయకులు నిర్మాణాలను అడ్డుకున్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం. జగన్నాథ స్వామి దేవాలయం. ముస్లింలకు ఈద్గా మైదానం నిర్మాణాల కొరకు ఆ ప్రాంతం లో భూ అక్రములకు ప్రయత్నించారు. జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా పది రోజులు ఆ ప్రాంతంలో పూజలు నిర్వహించుకునేందుకు జగన్నాథ ఉత్కల్ ట్రస్ట్ పేరిట తాత్కాలికంగా పూజలు నిర్వహించారు. జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర ముగిసింది విగ్రహాలను తొలగించారు కానీ తాత్కాలిక నిర్మాణం అలాగే ఉంచారు. ఆ ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు గ్రీన్ బెల్ట్ పేరిట ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు ప్రస్తుతం జగన్నాథ స్వామి పేరిట నిర్మిస్తున్న తాత్కాలిక నిర్మాణ ప్రాంతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయకుండా సుమారు 25 అడుగుల ప్రాంతాన్ని వదిలిపెట్టి మిగిలిన ప్రాంతంలో ఫెన్సింగ్ నిర్మించారు దీనిపై జీవీఎంసీ అధికారులను వివరణ కోరగా గ్రీన్ బిల్ట్ ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆ ప్రాంతంలో పెన్షన్ ఏర్పాటు చేస్తున్నామని దానికి ఎటువంటి సిఫార్సులు తీసుకోవడం జరగదని తెలియజేశారు. కానీ ప్రస్తుతం ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో గుడి నిర్మాణ ప్రాంతంలో కంచే ఏర్పాటు చేయకుండా వదిలిపెట్టడం విమర్శలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా జగన్నాథ స్వామి ఆలయానికి అనుమతులు ఇచ్చినట్లయితే శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం కూడా నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని అదే సమయంలో అదే ప్రాంతంలో ఈద్గా మైదానం ఏర్పాటుకు అనుమతులను ముస్లిమ్స్ లు అడిగే అవకాశం లేకపోలేదు. ఇండోర్ స్టేడియం ఆ ప్రాంతంలో నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ఆ ప్రాంతంపై దృష్టి పెట్టి ఆక్రమణకు గురికాకుండా ప్రజా ప్రయోజనాలకు రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా ఉంచాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.



### హెచ్ పి గ్యాస్ కనెక్షన్ ఈ కేవైసీ చేయాలంటే

# డబ్బులు కట్టాల్సిందే!

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం!

### ఫ్రీగా చేయాల్సిన ఈ కేవైసీ డబ్బులు ఇస్తేనే చేస్తున్నారు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 01**

అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని హెచ్ పి గ్యాస్ ఈ కేవైసీ చేయించుకోవాలంటే డబ్బులు కట్టాల్సిందే!రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నేపథ్యంలో భాగంగా త్వరలో ప్రతి ఇంటికి 3 గ్యాస్ బండలు సంవత్సరానికి ఫ్రీగా ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తప్పనిసరిగా ప్రతి గ్యాస్ వినియోగదారుడు తాము వినియోగిస్తున్న గ్యాస్ కేంద్రాల వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలని తెలపడంతో అసలు కథకు తెర లేచింది.కచ్చితంగా గ్యాస్ కేంద్రాలకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం ఉండడంతో దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావించిన గూడెం కొత్తవీధి హెచ్ పి గ్యాస్ స్టేషన్ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వస్తున్న హెచ్.పి గ్యాస్ లబ్ధిదారుల నుండి ఈ కేవైసీ చేయడానికి 200 ఇతర ప్రాంతాల నుండి ట్రాన్స్ఫర్ చేయడానికి 200 బ్యాంకు లింకేజీ చేయడానికి 200 అన్ని బాగుంటే ఓన్లీ ఈ కేవైసీ చేయడానికి 200 రూపాయలు ప్రతి లబ్ధిదారుల వద్ద తీసుకుంటున్నారు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే కరెంటు లేదు నెట్ పనిచేయడం లేదు మీరు మళ్ళీ రేపు రండి అంటూ వెనక్కి పంపిస్తున్నారు.గ్యాస్ ఇకవైసీ ప్రతి ఒక్కరు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉండడంతో దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి గూడెం కొత్త వీధి హెచ్.పి గ్యాస్ స్టేషన్ నిర్వాహకులు తమ ఇష్టానుసారం ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో నిధులు వస్తువులు చేస్తున్నారు. ఈ విషయంపై ఇటీవల కొందరు లబ్ధిదారులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ,హెచ్.పి విజిలెన్స్ అధికారులు ఎవరూ స్పందించకపోవడం పట్ల గ్యాస్ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పట్టపగలే గ్యాస్ ఈ కేవైసీ కి నిధులు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తీసుకుంటున్న మండల రెవెన్యూ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల పలువురు ఆందోళన ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.పబ్లిక్ గా తమ వద్ద నుండి గ్యాస్ ఈ కేవైసీ కోసం నిధులు తీసుకున్నారు అని నిర్భయంగా వెల్లడించిన దానిని తూతూ మంత్రంగా దర్యాప్తు జరిపి పక్కన పడేశారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని గ్యాస్ ఈ కేవైసీ ఫ్రీగా చేసేలా చూడాలని లేదంటే ఈ విషయం అల్లూరి జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పలువురు లబ్దారులు తెలిపారు.

# వర్షాలు కాస్త తగ్గినా...తగ్గని కొండవాగు ఉధృతి

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని, వృత్తి రీత్యా వాగు దాటాల్సిందే...

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1**

మండలంలోని నడింపాలెం పంచాయతీ కంపరేగుల గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో ఉన్న కొండవాగుపై వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాలు కురిసి, వాగు పొంగినప్పుడు రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ, వాగు ఉధృతి మాత్రం కొనసాగుతుందని తెలిపారు. దీంతో ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి ప్రమాదకర పరిస్థితుల్లో ఆ వాగును దాటి గ్రామంలోని పాఠశాలలో విధులకు హాజరయ్యారు. అయితే కేడీపేట, భీమవరం, పెదమాకవరం, నల్లగొండ, నడింపాలెం, కాట్రగెడ్డ, నిమ్మగడ్డ, శరభన్నపాలెం తదితర గ్రామాల రైతులకు చెందిన సుమారు 25వేల హెక్టార్ల పంట పొలాలు, వ్యవసాయ భూములు ఆ వాగు అవతల ఉన్నాయన్నారు. వాగు పొంగినప్పుడు రాకపోకలు స్తంభించడంతో వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు.. ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వాగుపై వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



# జర్జుల పంచాయతీలో మలేరియా మందు పిచికారి కార్యక్రమం

## -వైద్య సిబ్బందితో బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణ -మండల సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 01**

ముంచంగిపుట్టు మండలం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జర్జుల పంచాయితీలో మలేరియా పిచికారి కార్యక్రమం నిర్వహించినట్లు మండల సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జర్జుల పంచాయతీ పరిధిలో జర్జుల, పెద్దతమింగుల, అంబపడ, టంకపుట్టు గ్రామాలలో తమ సిబ్బందితో మలేరియా మందు పిచ్చికారి నిర్వహించినట్లు తెలిపారు. కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 77 గ్రామాలకు గాను 28 గ్రామాలలో మలేరియా మందు పిచికారి చేశామని, మిగిలిన 49 గ్రామాలలో ఆగస్టు 25 లోపు పిచికరి పనులు పూర్తి చేస్తామన్నారు. అలాగే మండలంలో గల లబ్బూరు పీహెచ్ సి పరిధిలో 51 గ్రామాలకు గాను 34 గ్రామాలో పిచికారి పనులు నిర్వహించామని, మిగతా 17 గ్రామాలు ఆగస్టు 25 తేదీ లోపు పూర్తి చేస్తామన్నారు. ఈరోజు నాలుగు గ్రామాలకు మలేరియా మందు పిచికారి కార్యక్రమంతో పాటు జర్జుల సచివాలయ సిబ్బంది, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి జర్జుల గ్రామస్తులకు బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ చంద్రకాంత్, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఏఎన్ఎం గౌరి, డాలిమ్మ, ఎంఎల్ హెచ్ పి దీప్తి, మలేరియా పిచికారి కాంట్రాక్ట్ నాగరాజు, పలు గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి బ్రేక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ



**కురుపాం పెన్ పవర్ ఆగస్ట్ 01**

స్థానిక కోర్టు సమీపంలో రహదారి భద్రతపై వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించిన బ్రేక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆటోలో కుడి వైపు కూర్చోకుండా మధ్యలోనే కూర్చోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. వాహనాన్ని ఓవర్ టేక్ చేసేటప్పుడు కుడి వైపు నుంచే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడితల్లి, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరిరావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుదాం:ఆదివాసీ జెఏసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 01**

ఆగస్ట్9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసులమందిరము ఘనంగా జరుపుదామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఒక ప్రకటనలో కోరింది.ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జీకే వీధిలో ఘనంగా జరుపుదామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తో పాటు గిరిజన ఉద్యోగులు,వివిధ సంఘాలు,వివిధ పార్టీలలో ఉన్న ఆదివాసి నాయకులు కార్యకర్తలతో పాటు సామాన్య ఆదివాసీలు పాల్గొని ఆదివాసి హక్కులు చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలపై చర్చ జరిపి భవిష్యత్తులో ఆదివాసులకు ప్రభుత్వం నుండి రావాల్సిన రాయతీలు,హక్కులను,చట్టాలను రాబట్టు కొందామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి నాయకులు వివిధ పార్టీల నాయకులైన మొట్టడం రాజబాబు,కొర్ర బలరాం,కొర్ర మల్లేశ్వరరావు,రీమెల పాలు,లకే రామచంద్రుడు, వనపల జోగిరాజు,గొర్లె వీర వెంకట్, గడుతూరి పరమేష్,కొర్ర గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# చంపాపుట్టు ఆశ కార్యకర్త అనారోగ్యంతో మృతి

## నష్టపరిహారం ఇచ్చి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## -పంచాయతీ సర్పంచ్ వంతాల ధనియ, వైసిపి నాయకుడు గొల్లోరి దేవా





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 01**

నిత్యము ప్రజల మధ్య ఉంటూ గ్రామంలో ప్రజా సేవా చేస్తున్న ఆశ కార్యకర్త మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ముచంగిపుట్టు మండలం లబ్బురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రంగబయలు పంచాయతీ, చంపాపుట్టు గ్రామ అశ కార్యకర్త వంతాల పోర్తిమ్మ (48) అనారోగ్య కారణాలవల్ల మరణించారని రంగబయలు పంచాయతీ సర్పంచ్ వంతాల దనీయ, వైసిపి నాయకుడు దేవా తెలిపారు. వారు ఆశ కార్యకర్త పోర్తిమ్మ పార్థివ దేహాన్ని నివాళు లర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండేదని, మంగళవారం సాయంత్రం నుండి తీవ్రవాంతులు, విరోచనాలు కావడంతో బుధవారం మధ్యాహ్నం 108 అంబులెన్స్ కు సమాచారం అందించమని, అంబులెన్స్ వచ్చేలోపే ఆమె మృతి చెందినట్లు వారు తెలిపారు. గ్రామంలో ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న ఆమెకు నలుగురు పిల్లలు ఉన్నారని, నలుగురికి కూడ వివాహం కాలేదన్నారు.పోర్తిమ్మ భర్త లైకొన్ వ్యవసాయ కూలీ అని, పోర్తిమ్మకు వస్తున్న ఆదాయంతోనే ఇంటి కుటుంబం జీవనం కొనసాగిస్తుండేదని, ఆమె మరణంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందనీ, పిల్లలు అనాథులయ్యారన్నారు. తన కుటుంబానికి చెందిన వారికే ఆశ వర్కర్ గా నియమించాలని, ఆశ కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తు మరణించిన పోర్తిమ్మ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కళ్యాణ, శుక్ర, రాజన్న, రాజేంద్ర, గాసిరం తదితరులు పాల్గొన్నారు.

# నేతల చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు పంపిణీ

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరణ చేస్తామని నేతల హామీ








**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 1**

మండలంలో నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 271మంది ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను మండల తెదేపా నేతల చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికీ తీసుకెళ్లి ఇంటర్ విద్యార్థులకు మరల మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరణ చేస్తామని మండల తెదేపా అధ్యక్షుడు జీరు భీమారావు, తెదేపా యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు, మండల తెదేపా నాయకులు కర్రి విష్ణుమూర్తి, పుక్కళ్ళ శ్రీనివాసరావు,కుచెట్టి కాంతారావు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, వాడరేవు కృష్ణారావు, రాణా ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు చంటి పిల్లలకు అమృతం...!

## పిల్లలఅభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరం...

## సీడీపీవో విజయ కుమారి, డాక్టర్ మనోజ్ఞ





**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1**

0–3 సంవత్సరాలపిల్లల సక్రమమైన అభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరం అని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో విజయ కుమారి, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మనోజ్ఞ పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం రాజేంద్రపాలెం పీహెచ్‌సీ, రావణాపల్లి గ్రామం, మర్రిపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో వారు వేరు వేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిపాలలో ఎంతో మహత్తరమైన శక్తి ఉందన్నారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి తల్లి తమ చంటి పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని అవి అమృతంతో సమానమని సూచించారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. తల్లిపాల వల్ల పిల్లలకు పోషకాహారం అందించడమే కాకుండా, తల్లి బిడ్డల మధ్య బంధం బలపడుతుందన్నారు. తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, పిల్లలు రోగాల బారిన పడకుండా కాపాడతాయని తెలిపారు. పిల్లలకు తల్లిపాల ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి గర్భిణీలు, బాలింతలకు, ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సీహెచ్ వో ప్రశాంత్ కుమార్, అంగన్వాడీ సూపర్వైజర్లు సునీత, మహాలక్ష్మి, కొండమ్మ, బాలమణి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదులో అందరూ భాగస్వాములు కావాలి

## -జనసేనాని రాజాన సూర్యచంద్ర

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 01)**



ప్రతి ఒక్క జనసైనికుడు జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ స్టాల్ ను సూర్యచంద్ర పరిశిలించి మాట్లాడారు. ఈ నెల 18 నుంచి ఈ సభ్యత్వ నమోదు ప్రారంభమైందన్నారు. 28వ తేదీ వరకు మాత్రమే జరగాల్సిన ఉన్నా, ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. కొత్త సభ్యత్వ నమోదుతో పాటు సభ్యత్వ రెన్యూవల్ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. సభ్యత్వం చేసుకున్న వారికి ఎటువంటి ప్రమాదం జరిగి మృతి చెందితే 5లక్షలు, గాయపడ్డ వారికి రూ.50వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమిలో కీలక పాత్ర పోషించి ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకొచ్చేందుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఐటి కోఆర్డినేటర్ అల్లు నరేష్, లంక పాత్రుడు, చల్లా చిట్టిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు





**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 1**

జాతీయ అందత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా నివారణ సంస్థ సౌజన్యంతో మండలంలో దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జే చిన్నవాడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏడాదికోసారి తప్పనిసరిగా కంటిపరీక్షలు చేసుకోవాలని, దృష్టిలోపం ఉన్న విద్యార్థులలో మెరుగైన చూపుకు అవసరమైన కంటిఅద్దాలు సూచించినట్లయితే తప్పనిసరిగా ప్రతినిత్యం ధరించాలని అన్నారు. దండు గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన కంటి చూపు కొరకు సరైన వెలుతురు, గాలి ఉన్నచోట చదువుకుంటూ సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం ఆర్ కె దాస్ సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 13 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఉచిత కళ్లద్దాలకొరకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం – సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 డి అర్జునుడు,ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొరగంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

## పత్రిక కథనాలపై స్పందించిన వైద్యశాఖ

## రూడకోట పి హెచ్ సి వైద్యాధికారి సత్యరావు ఆధ్వర్యంలో వైద్య సేవలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 01**

బోరగం గ్రామంలో ప్రజలు "తీవ్ర జ్వరాలతో మంచాన పడ్డారు" అనే శీర్షికతో గురువారం ప్రచురించిన వార్త కథనాలపై వైద్య శాఖ తక్షణమే స్పందించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, బాబుశాల పంచాయతీ పరిధిలో గల బొరగం గ్రామంలో గురువారం రూడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యరావు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందించారు. ఇందులో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరికి మలేరియా నిర్ధారణ అయిందని, మరో 8మంది దగ్గు,జలుబు, వైరల్



జ్వరాలతో బాధపడు తున్నట్లు గుర్తించామని, మలేరియాతో బాధప డుతున్న ఇద్దరికి రూడ కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరలించి వైద్యసేవలు అందించి, మెరుగైన వైద్యసేవలు నిమిత్తం ముంచంగిపుట్టు సిహెచ్ సి కి తరలించామని వైద్యాధి కారి సత్య రావు తెలి పారు. సీజనల్ జ్వరాలతో బాధ పడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని, అనంతరం ఆరోగ్య సూత్రాలపై గిరిజనులకు అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈవో వి.బింగురాజు, ఎమ్ఎల్ హెచ్ పి రమణి, హెల్త్ అసిస్టెంట్ ఉదయ్, ఎఎన్ ఎం బి.కుమారి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**వేడుకల నిర్వహణకు అన్ని విభాగాల అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి**

**చిత్తశుద్ధితో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలి**

**సమన్వయ కమిటీ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01**

పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15వ తేదీన నిర్వహించతలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధిం చిన ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం జరిగిన సమీక్షా సమా వేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దే శం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమ న్వయంతో వ్యవహరించి వేడుకలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని హితవు పలికారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 5వ తేదీలోగా పంపించాలని సూచించారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. ఏటా జరుపుకునే తరహాలోనే పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని



ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నా రు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మర మ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా సరిచూసుకొని ఏర్పా ట్లు చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య



ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరా యం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఆగస్టు 05 వ తేదీలోగా పంపించాలని చెప్పారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వా మ్యం కావొచ్చని ఆ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ఇన్ ఛార్జి మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇన్చార్జి డీఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏ.డీ.సీ.పీ నారాయ ణ రావు, ఏ.సీ.పీ ప్రభాకర్, వివిధ విభాగాల జి ల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తాం

**తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతాం -ఏ.పి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సమావేశంలో గంట్ల**



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01 :**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించా లని కూటమి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు జాతీ య జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ యూనియన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన ఏపిబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అర్బన్ యూనిట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. 2014నుంచి 2019 నడుమ జర్నలిస్టులకు టిడ్కో ఇళ్లు కేటాయించేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం అరులైన జర్నలిస్టులకు మూడుసెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే నేటికి కూడా జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం కాలేదన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను రాష్ట్ర కార్యవర్గంతో కలుసుకొని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఒకే పాలసీని ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికే ఆ విషయాన్ని తమ రాష్ట్ర కార్యవర్గానికి ప్రభుత్వ పెద్దలు తెలియజేశారన్నారు. అలాగే అన్ని కమిటీల్లోనూ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరనున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ కు తమ సహకారం నిరంతరం అందిస్తామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్, అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ దశాబ్ధాలుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు మేరకు వ్యవహరించాల్సి ఉంటుందని కాబట్టి ఆదిశగానే ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇక జర్నలిస్టుల సంక్షేమానికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ తదితరులు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాలో సేవలందిస్తున్న జర్నలిస్టులకు తమ పరిధి మేరకు అందుబాటులో ఉంటూ సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తమ కార్యవర్గం నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందన్నారు. సమావేశంలో బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నర్సింగరావు, నాయుడు, కె.బాబూరావు, మళ్ల దేవత్రినాధ్, నాయుడు, ఏ.సురేష్, ఏ.శేషు, జిఆర్ ఎస్ రమేష్, ఎన్.నెలరాజు, శివ దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు త్రాగు నీటికి అంతరాయం

**జి.వి.ఎం.సి 2, 3, 4, 5, 8 జోన్లలో పలు ప్రాంతాలకు త్రాగు నీటికి అంతరాయం**



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగష్టు 01**

జి.వి.యం.సి పరిధి నరవ నీటి శుద్ధి కేంద్రము నందు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 02.00 గంటల వ్యవదిలో 11 కె. వి/ 33 కె .వి విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం ఆగస్ట్ 2 తేదీ (శుక్రవారం) నీటి సరఫరాకు పంపింగు అంతరా యం కలుగుట వలన మంచినీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఆ సమయము లో ఈ దిగువ తెలిపిన ప్రాంతములకు మంచి నీటి సరఫరాకు అంతరాయము కలుగునని జివిఎంసి కార్య నిర్వాహక ఇంజనీరు (నీటి సరఫరా) ఎస్.శేఖర్ పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు.జోన్-2 నందు 8 నుంచి 11 వార్డులలో అరిలోవ తాటిచెట్లపాలెం మొదలగు ప్రాంతములు.జోన్-3 నందు 12 నుంచి 27 వార్డులలో ఓల్డ్ వెంకోజిపాలెం మొదలగు ప్రాంతములు:జోన్-4 నందు 28 నుంచి 39 వార్డులలో దన్నల్ల హిల్స్ సాలిపేట, అల్లిపురం మొదలగు ప్రాంతములు.జోన్-5 నందు 41 నుంచి 57 వార్డులలో రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం మొదలగు ప్రాంతము లు.జోన్-8 నందు శ్రీరామనగర్, శ్రీనుబాబు నగర్, అజంత పార్క్, ట్రైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్. వి.పురం రజక కాలనీ మొదలగునవి. ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి వారికి నగర ప్రజలు సహకరించవ లసినదిగా కమీషనరు వారి తరపున కోరారు. అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగునని తెలిపారు. నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన నగర ప్రజలు టి.ఎస్.ఆర్. 8297652049, బ్లాక్-7 (9494915740), ఎండాడ (6309860485) %ఇ% బ్లాక్-22 (9848308813) సహాయక ఇంజనీర్ల ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసినదని తెలిపారు.


# 48 తులాల బంగారం, రెండు లక్షలు పైగా నగదు చోరీ

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్ట్ 01 :**

జ.వి.ఎం.సి. పరిధి 61 వ వార్డు జనతా కాలనీ లో సాగర్ పబ్లిక్ స్కూల్ యజమాని ఇంట్లో బారి దొంగతనం జరిగింది. పోలిసులు తెలిపిన వివ రాల ఈల ఉన్నాయి,సాగర్ పబ్లిక్ స్కూల్ యజమాని ఇంట్లో బారి దొంగతనం జరిగింది గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 48 తులాల బంగారం, రెండు లక్షలు పైగా నగదు చోరీ చేశారు, అని పలికారు,సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మల్కా పురం పోలీసులు క్లూస్ టీం తో ఆధారాలు సేకరించారు, ఈ సంఘటన తో పరిసర ప్రాంతాల ప్రజులు భయబ్రాంతులకు గురయ్యారు.







# తల్లి పాల వారోత్సవాల ర్యాలీ

**విశాఖ సిటీ, పెన్ పవర్,ఆగస్టు 01**

డా.పి.జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన మరియు ముఖ్య అతిధి గా విచ్చేసిన డా.బి.సుజాత, ప్రిన్సిపాల్, రీజినల్ ట్రైనింగ్ సెంటర్ (అడ) మరియు జిల్లా ప్రోగ్రాం అధికారుల తో కలిసి తల్లి పాల వారోత్స వాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నుండి సత్యం కూడలి మీదుగా మరల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది. ఈ ర్యాలీనుద్దేశం చి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లా డుతూ తల్లి పాలు బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు బిడ్డకు పట్టించాలని, ఈ పాలలో కొలెస్ట్%ళి% అను వ్యాది నిరోధక శక్తి కి సంబందించినటు వంటి విటమిన్స్ ఉంటాయని మరియు సిజెరి యన్ చేయించుకున్న వారిలో కూడా ఈ తల్లి పాలను పట్టించాలని వీటితో పాటు ఆరు నెలల వరకు వీనింగ్ ఫుడ్ తినిపించాలని బిడ్డ ఎదుగు దల కు ఇవి ముఖ్యంగా ఉపయోగప డతాయని తెలియచేసారు. ఈ తల్లి పాల వారోత్సవాలు ఆగష్టు 1 నుండి 7 వ తేది వరకు జరుగుతాయ ని తెలియచేసారు. తల్లిపాలకు సరిరావు మరి ఏ ఇతర పాలు. కాబట్టి తల్లిపాలకు ఏ విధంగా కూడా తక్కువగా చూడకండి. మీ బిడ్డకు ఆరో గ్యరమైన,



ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వండి. ఈ తల్లి పాలు త్రాగడం వలన తల్లికి రొమ్ము మరియు గర్భాశయ కాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతా యని తెలియచేసారు. గర్భస్థ సమయం లో పెరిగిన బరువును తగ్గించు కోవడా నికి కూడా దోహదపడుతుంది. ఈ ర్యాలీలో డా.ఎస్.జీవన రాణి, డా.బి.ఉమా వతి,బి.నాగేశ్వర రావు, డెమో, కె.ధర్మేంద్ర ఐ.మ నోరమ రవిశంకర్, బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, నర్సింగ్ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది మరియు నాగభూషణం, పాల్గొన్నారు.

# బెల్లం వినాయకునికి మొక్కులు చెల్లించుకున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**బెల్లం దిమ్మలు నైవేద్యంగా సమర్పించిన వంశీ**

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01 :**

విశాఖపట్నం లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బెల్లం వినాయక స్వామిని గురువారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. జనసేన మహిళా నాయకురాలు పద్మ దంపతుల ఆహ్వా నం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని, బెల్లం దిమ్మలు నైవేద్యంగా సమర్పించి మొక్కు లు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేగా వంశీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో బరువుకు సమానంగా బెల్లం దిమ్మలు సమర్పించారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండా







లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, స్థానిక కూటమి వార్డ్ అధ్యక్షులు, కూటమి శ్రేణులు, వీర మహిళలు పాల్గొన్నారు.అనంతరం 30 వార్డ్ లో స్థానిక ప్రజల సమస్య లను వంశీ అడిగి తెలుసుకున్నారు.

# ఎ.న్టీ.ఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ -జిల్లా కలెక్టర్





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01**

ఎ.న్టీ.ఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా అప్పుఘర్, జోడుగుళ్ళపాలెం వద్ద గురువారం ఉదయాన్నే లబ్దిదారులకు నగదు అందజేసిన జిల్లా కలెక్టర్ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనంతరం ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తానని పలి కారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పీడీ శోభారాణి, యూసిడి పీడీ ఫణిరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01**

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. భూలోక స్వర్గధామంలా ఉండే తిరుపతి దేవస్థానం ఎన్నిసార్లు స్వామిని దర్శించుకున్నా తనివి తీరనిది అన్నారు. ఏడుకొండలస్వామి చల్లని చూపు, ఆశీస్సులు ఆంధ్ర ప్రజలపై ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# పింఛన్ల పంపిణీలో జీవీఎంసీ కమిషనర్



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01**

విశాఖ జ్ఞానపురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జి.వి.ఎం.సి.కమిషనర్ పి.సంపత్ కుమార్ పాల్గొన్నారు. గురువారం ఉదయాన్నే 6:00 గంటలకే సంపత్ కుమార్ స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు, అనంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను అడిగి మరీ తెలుసుకున్నారు.

# సింటర్ ప్లాంట్ హెచ్ఓడీగా రవిచంద్రబాబు

**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 01**

నూతనంగా నియమితులైన సింటర్ ప్లాంట్ హెచ్ ఓ డి రవిచంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిసిన స్టీల్ టి ఎన్ టి యు సి నాయకులు నూతనంగా సింటర్ ప్లాంట్ హెచ్ .ఓ .డి రవిచంద్రబాబు కి యూనియన్ నాయకులు కార్మికులు శుభాకాంక్షులు తెలిపారు. ప్లాంట్ కు పూర్వవైభవం తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని , యూనియన్ నాయకులు అనుభవాలును తీసుకుని ,కార్మికులు వారి సహాయసహకారాలు తీసుకొని ముందుకు వెళ్తూ ప్రొడక్షన్ ప్రొడక్టివిటి తీసే విధంగా కొనసాగిస్తానని రవి చంద్రబాబుఅన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి స్టీల్ టి ఎన్ టి యు సి నాయకులు పెద్దాడసోమినాయుడు కర్రి కన్నారావు పోట్ల శ్రీను అరుగుల మణికుమార్ సీరంశెట్టి బాబ్జీ చిపురుపల్లి శ్రీను వియ్యపు కొండబాబు పాసి నరసింహరాజు వియ్యపు కిరణ్ నామాల శ్రీకాంత్ బడే చిన్నారావు వియ్యపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## విద్యార్థులకు కొయ్యూరు సీఐ మంప ఎస్సై హితబోధ...




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1**

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ పీ.వెంకటరమణ, మంప ఎస్సై లోకేష్ కుమార్ సూచించారు.




గురువారం వారు తమ సిబ్బందితో కలిసి స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1, అలాగే గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-2 లను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సమస్యలు ఏవైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుత..., ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి, నాటుసారా, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయని పేర్కొన్నారు. గంజాయి సాగు, రవాణా, నాటుసారా తయారీ, క్రయ విక్రయాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత చదువు, క్రీడల్లో రాణించి, తమ తల్లిదండ్రులకు, గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మూర్తి, బాలమురళీకృష్ణ, వార్డెన్ వేణు, ఉపాధ్యాయులుసిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగలాం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష



**గాజువాక:పెన్ పవర్, ఆగస్టు 01**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజవర్గంలో 69 వ వార్డులో తుంగ్లాం గ్రామంలో పర్యటించారు. గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆరా తీసి తుంగలం గ్రామాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశానని అలాగే ఇకపై కూడా అభివృద్ధి బాటలో తీసుకెళ్తానని ఇటువంటి సమస్య వచ్చిన వాటికి పరిష్కార దిశగా అడుగులు వేస్తానని కాపు తుంగలం తుంగ్లాం ప్రజలకు భరోసా ఇచ్చి చింతాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

## వేకువ జామునే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

### జోన్ 2 పరిధిలో 97.11 శాతం పింఛన్లు పంపిణీ


### మిగిలిన వారికి నేడు పింఛన్లు పంపిణీ :జోన్ 2 కమిషనర్ శైలజ వల్లి



**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 1**



విశాఖ తూర్పు నియోజకవర్గం జోన్ 2 కమిషనర్ పరిధిలో సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు వేకువజాము నే లబ్ధిదారులు ఇళ్లకు చేరుకున్న సచివాలయ సిబ్బంది జీవీఎంసీ ఉద్యోగులు పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు జోన్ 2 కమిషనర్ శైలజ వల్లి. పర్యవేక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జూన్ 2 పరిధిలో 20271 లబ్ధిదారులు ఉండగా లక్ష్మీవారం 19779 మంది లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు.జోన్ 2 పరిధిలో 87713500 కోట్ల రూపాయలకు గాను 85105000 కోట్ల రూపాయలు మొదటి రోజు పింఛన్ అందజేయడం జరిగిందని మిగిలిన లబ్ధిదారులకు నేడు శుక్రవారం పింఛన్ అందజేయను ఉన్నామని జూన్ 2 పరిధిలో 97.11 శాతం పింఛన్లు అందజేయడం జరిగిందని ఆమె తెలియజేశారు.



# స్వయంగా నాకు తెలియజేయండి

## డా. శంఖబ్రత బాగ్చి

### అసాంఘిక చర్యల పట్ల తీసుకుంటున్న చర్యల పై ప్రజలు తమ హర్షం

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 01**

ఒక ఫిర్యాదుపై అకస్మాత్తుగా ఈనాడు లే ఔట్, ఎన్.టి.ఆర్ పార్కు, సాగర్ నగర్ ప్రాంతమును పర్యటించి పరిస్థితిలను స్వయముగా గమనిం చి తగు ఆదేశాలు జారీచేయడం జరిగినది పోలీసు కమిషనర్ ఇచ్చిన 7995095799 నంబరుకు బీచ్ రోడ్డు నందు పలు ప్రాంతాలలో జరుగుతున్న చర్యలపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, సాగర్ నగర్ ప్రాంతాన్ని స్వయం గా పోలీసింగ్ చేస్తూ పరిశీలన చేయడం జరిగి నది, ఆయా ప్రాంతాలలో లైటింగ్ లేకుండా చీకటిగా ఉండి, పొదలు దట్టముగా ఉండి దొంగతనాలకు, ఇతర అసాంఘిక చర్యలు జరగడానికి ఆస్కారం ఎక్కువగా ఉన్నందున సిపి గారు సంబంధిత ద్వారకా ఇంచార్జీ ఏసిపి సిహెచ్. వివేకానంద కి, జి.వి.ఎం.సి అధికారులకు ఆయా ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు చేసి, పొదలు తీయించి ఆయా ప్రాంతాలు విజిబుల్ గా కనిపించేలా చేయమని ఆదేశించారు, సి.పి ఆదేశాలను అనుసరించి, గురువారం సాయంత్రం ఆయా ప్రాంతాలను జి.వి.ఎం.సి అధికారులతో కలిసి సందర్శించిన ఏసిపి గారు, ఆయా ప్రదేశాలను పరిశీలించి , పొదలు పూర్తిగా తీయించుటకు, లైటింగ్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకో వడం జరుగుతుంది, సి.పి ఆయా ప్రాంతాల రక్షణ పట్ల, అసాంఘిక చర్యల పట్ల తీసుకుం టున్న చర్యల పై ప్రజలు తమ హర్షం



తెలియజే శారు. ఈ సందర్భముగా సి.పి డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. మాట్లాడుతూ ప్రజలు అంద రూ 7995095799 నంబరును సద్వినియో గం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, నగర ప్రజలు ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకో వడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయం గా నాకు తెలియజే యండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు.

## ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుళ్ళకు

# శారీరక దారుఢ్య అర్హతా పరీక్షలు





**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 01 :**


నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.ఆదేశాలతో నగరంలోనీ పలువురు వి.ఐ.పి లకు భద్రత నిమిత్తం పి.స్.ఓ/గన్ మెన్ గా విధులు నిర్వర్తించే నగర పోలీసు శాఖ కు చెందిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్/ హెడ్ కానిస్టేబుళ్ళకు రెండు రోజులు పాటు శారీరక దారుఢ్య అర్హతా పరీక్షలు నిర్వంచడం జరుగు తున్నది, సిబ్బంది సంక్షేమంతో పాటుగా నగర శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తూ నగర సి.పి డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., మునుపె న్నాడు లేనివిధంగా విశాఖ నగర వి.ఐ.పి లకు భద్రత విధులు నిర్వహించే పి స్ ఓ/ గన్మెన్ లకు పారదర్శకముగా శారీరక దారుఢ్య అర్హతా పరీక్షలు నిర్వహణ చేపట్టి, సిబ్బంది మన్ననలు పొందడం జరిగినది.సిటీ సెక్యూరిటీ వింగ్ ((సి.ఎస్.డబ్ల్యూ)) నందు భాగమై పి.స్.ఓ/గన్ మెన్ గా విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్కరూ పూర్తి ఫిట్ నెస్ కలిగి ఉండడం తో పాటుగా వి.ఐ.పి లకు భద్రత సమర్థవంతముగా కల్పించుటకు అర్హత పొందుట కొరకు అవసరమైన 3కే రన్, 100 మీటర్స్, అబ్డమిన్స్, చిన్నప్స్, పుల్లప్స్ కలిపి మొత్తం 05 శారీరక దారుఢ్య అర్హతా పరీక్షలు నిర్వహించి నిర్ణీత సమయం మరియు సంఖ్యల ఆధారముగా ఎంపిక చేసిన వారిని సిటీ సెక్యూరిటీ వింగ్ (సి.ఎస్.డబ్ల్యూ) నందు తీసుకొని పి స్ ఓ/గన్ మెన్ విధులకు పంపడం జరుగుతుంది. నగరంలో వి.ఐ.పి లకు నేరుగా భద్రత కల్పించే %ఆఐం%/గన్ మెన్ ల పూర్తి శారీరక దారుఢ్యం కలిగి ఉండవలసిన ఆవశ్యకత గుర్తించిన సి.పి ఈ శారీరక దారుఢ్య అర్హతా పరీక్షలు నిర్వహించాలని అదేశించి, ఏటువంటి పక్షపాత ధోరణి లేకుండా పారదర్శ కముగా ఎంపిక ప్రక్రియ జరిగేలా స్వయంగా సిపి గారు ఉదయం నిర్వహించిన 03 కేమ్ రన్ నకూ, సాయంత్రం నిర్వహించిన మిగతా ఈవెంట్లకు హాజరయి, పూర్తిగా పర్యవేక్షించారు.

# స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది సంచలన తీర్పు

## జీవిత ఖైదు మరణించే వరకూ

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్ట్ 01**

కన్న తండ్రే 14 సంవత్సరాల మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ఆమెపై నాలుగు నెలల పాటూ లైంగిక దాడికి పాల్పడి, గర్భవతిని చేసి , మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటనలో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు, నిందితు డికి జీవిత ఖైదు (మరణించే వరకూ), రూ.30, 000/- జరిమానా, బాధితురాలికి నిందితుడు రూ.5,00,000/-నష్ట పరిహారం, రాష్ట్ర ప్రభు త్వం రూ.5,00,000/- నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించిన గౌరవ న్యాయస్థానం గురు వారము విశాఖపట్నం గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది నాలుగవ పట్టణ పోలీసు స్టేషన్, క్రైమ్ నెంబరు 448/2020 క్రింద నమోదైన కేసులో పోస్కో యాక్ట్ నందు విచారణ ముగిసి న తర్వా త ముద్దాయి కరజాడ భాస్కరరా వు(39)కు బాలిక తండ్రి అయిన నిందితుడికి జీవిత ఖైదు (మరణించే వరకూ), రూ.30, 000/- జరిమానా, బాధితురాలికి నిందితుడు రూ.5,00,000/-నష్ట పరిహారం, రాష్ట్ర ప్రభు త్వం రూ.5,00,000/- నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించిన న్యాయస్థానం, బాధితు రాలు యొక్క తల్లి , తండ్రితో కలసి కలకత్తా లో ఉంటూ చనిపోవడంతో, రైల్వే న్యూ కాలనీలో తాత గారి ఇంటివద్ద ఉండగా, ముద్దాయి అయిన తండ్రి వారాంతాలలో వైజాగ్ వస్తూ కూతురితో అసభ్యంగా ప్రవర్తించి, భయపెట్టి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి యొక్క ఫిర్యాదుతో కేసును దర్యాప్తు చేసి, చార్జిషీట్ వేయడమైనది. నేరం రుజువు కావడంతో ముద్దాయికి యావజ్జీవకారాగార శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా, ముద్దాయి మరియు ప్రభుత్వము నుండి చెరో రూ.5,00,000/- మొత్తము రూ.10,30,000/- లను బాధితురాలికి చెల్లించే విధంగా సంచలన తీర్పు వెలువరించిన గౌరవ పోక్సో కోర్టు వారు, విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో గౌరవ కోర్టు వారు పై సంచలన తీర్పు విధించ డం జరిగినది. పై కేసు నందు కన్విక్షన్ పడు టలో ప్రతిభ కనబరిచిన స్పెషల్




పోక్సో పీ.పీ కరణం కృష్ణ గారిని, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అప్పటి దిశ ఏసిపి శ్రీమతి ప్రేమ్ కాజల్ గారిని, ప్రస్తుత ఏసిపి సి.హెచ్.వివేకానంద గారిని ఇతర సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినందుకు గాను అభినందిచారు డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికా రులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ ,కేసుల విషయం లో క్రమం తప్ప కుండా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చి నప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

## చిత్తులాట ఆడుతున్న 12 మంది అరెస్ట్

### 23,092 నగదు స్వాధీనం

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1:**



మండలంలోని కొండసంత గ్రామం వద్ద చిత్తులాట ఆడుతున్న 12 మంది ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు కొయ్యూరు సీఐ వెంకటరమణ, ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కొయ్యూరు సీఐ పి వెంకటరమణ కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూలపేట పంచాయితీ కొండసంత గ్రామ పరిసరాల్లో చిత్తులాట ఆడుతున్నారని పోలీసులు వారికి వచ్చిన ముందస్తు సమాచారం మేరకు బుధవారం సీఐ వెంకటరమణ, ఎస్సై రామకృష్ణ తమ సిబ్బందితో రైడ్ చేసి చిత్తలాటా ఆడుతున్న 12 మందిని అరెస్ట్ చేసి తొమ్మిది బైకులను సీజ్ చేయడం జరిగిందని మరొక 11 మంది తప్పించుకుపోయినట్లు తెలుసుకొని, 12 మంది పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ,ఎస్ఐలు మాట్లాడుతూ.. మండలంలోఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో కోడిపందాలు చిత్తులాటలు, పేకాటలో పాల్గొన్న చట్ట విద్య నేరమని వారిపై చట్ట ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు.

## హక్కుల సాధనకై నినదించిన నాయకుడు మందకృష్ణ మాదిగ





**గాజువాక పెన్ పవర్ ,ఆగస్టు 01**

పెదగంట్యాడ జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి కూడా మాదిగ ఉద్యమాన్ని ముందుండే నడిపించి దానిది ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రాలకు వర్గీకరణ చేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కి ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంద కృష్ణ మాదిగ ఈ యొక్క 30 సంవత్సరాల నుండి తమ హక్కుల కై పోరాడుతూనే ఉన్నారని , ఆరోగ్యశ్రీ గాని, వికలాంగులకు పెన్షన్ గాని, అనేక ఉద్యమాలు శాంతియుతంగా, రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉద్యమాలు చేపట్టడం జరిగింది, ఈ ఉద్యమాల్లో ఎంతోమంది మాదిగ సోదరులు ప్రాణాలు కూడా అర్పించడం జరిగింది, వాళ్లందరికీ మందకృష్ణ మాదిగ అంకితం చేస్తానని ప్రకటించడం జరిగింది ఈ యొక్క సందర్భంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మార్పీఎస్ నాయకులందరూ కూడా మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి, ములకలపల్లి చిన్నారావు, గంట్యాడ గోవిందరాజు, కాకినాడ పెంటారావు, అనపర్తి వెంకటరమణ, డాక్టర్ రాజారావు, ములకలపల్లి వెంకటేష్, టేకటి శ్రీను, టేకేటి సింహాచలం, ములకలపల్లి అశోక్, పెద్దాడ రమణ, గంట్యాడ పైడికొండ , పెద్దోడ రాములు, కనితి శివ, ములకలపల్లి కన్నారావు, గంట్యాడ రాజు, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డులో బస్సు ప్రయాణం కూడా ఇబ్బందే...?

**చింతపల్లి , పెన్ పవర్ ఆగష్టు 1**

ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ గుంతల మయమయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకుని, చెరువులను తలపిస్తున్నాయి. చింతపల్లి మండలంలోని పెదబరడ పంచాయతీ పరిధిలో లోతుగడ్డ జంక్షన్ గ్రామంలో రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై గుంతలు అటువైపు వెళ్లే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా రహదారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, అందులో నీరు చేరడంతో ఎక్కడ గుంత ఉందో ఎక్కడ సమానంగా ఉందో తెలియని పరిస్థితిలో ప్రయాణికులు ప్రయాణాలు చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ఈ రోడ్డు గుంతలతోనే దర్శనమిస్తోందని, నేటికీ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడం విచారకరమని ఆరోపిస్తున్నారు. గిరిజనులు ఇదే మార్గం గుండా అన్నవరం, జి మడుగుల, పాడేరు వెళ్తుంటారని నిత్యం పాదచారులు, వాహనదారులతో రద్దీగా ఉండే ఈ రహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కొత్త రోడ్డు ఎలాగూ వేయరు...కనీసం పాడైన రోడ్లకు మరమ్మతులైనా చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు వాపోతున్నారు.





# ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు పూర్తి

# బాబు పాలన - రాష్ట్ర పురోగతి

### జగన్ అరాచక పాలన పై ఐదేళ్లు యుద్ధం చేశా
### ఈ క్రమంలో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నా
### -తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు : 01**

వైసిపి అరాచక పాలనలో ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రం అన్ని రంగాలలోనూ భ్రష్టు పట్టిపోయిందని.. ఆ దుర్మార్గపు పాలనను అంతం చేసేందుకు తనవంతుగా రాజీలేని పోరాటం చేశానని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు పూర్తయిన సందర్భంగా బాబు పాలన - రాష్ట్ర పురోగతి అంశం పై సదస్సు నిర్వహించారు. తెలుగు శక్తి ఆధ్వర్యంలో నగరంలోని హోటల దసపల్లాల్లో ఏర్పాటు చేసిన సదస్సు సందర్భం గా.బి.వి.రామ్ మాట్లాడుతూ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అన్ని వర్గాల వారిని ఇబ్బం దులకు గురిచేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు పై నిరంతరం ప్రజాస్వామ్యబద్ధం గా యుద్ధం కొనసాగించానని అన్నారు,జగన్ అరాచక పాలనను కేవలం విశాఖలోనే కాకుండా %జి% వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలోను, దేశ రాజధాని ఢిల్లీలో సైతం ఎండగట్టానన్నారు. ఈ పోరాటం తన కోసం చేయలేదని.. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం చేశానని ప్రస్తావించా రు. ఈ క్రమంలోనే యువత మరింత చైతన్య వంతులై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కదిలి రావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే కాదు ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలని తన ఆకాంక్ష అని బి.వి.రామ్ ఈ సందర్భంగా తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రం అన్ని రంగాలలోనూ మంచి పురోగతిని సాధిస్తుందని రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ మంత్రి కావాలని సభాముఖంగా రామ్ తన ఉద్దేశాన్ని తెలియ జేసారు.అభివృద్ధిలో నా పాత్ర ఉంటుంది : ఎమ్మెల్యే వంశీ కృష్ణ,విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.విశాఖ అభివృద్ధిలో తన పాత్ర ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇంకా అధ్యయనం కొనసాగుతోందన్నారు. అయినప్పటికీ ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. సంతోషం ఎందుకంటే వినాశకర జగన్ ప్రభుత్వం దారుణంగా ఓటమి చెందడమే ప్రజల సంతోషానికి కారణం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ చేసిందేమీ లేదన్నా రు. విశాఖలో మౌలిక వసతులతో పాటు ఐటీ రంగం, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు.ఆ జాతీయ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి ,దాడి వీర భద్రరావు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడు తూ.. ప్రభుత్వ ఆస్తులను తాకట్టుకు స్వీక రించిన జాతీయ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వేళ తాకట్టులో ఉన్న విక్టోరియా అస్పత్రి ని ఒక వేళ స్వాధీనం చేసుకోవాల్సి వస్తే రోగులను వెలుపలికి తరిమి వేస్తారా? అని ప్రశ్నించారు.పరిశ్రమలను నిర్వీర్యం చేశారు,పారిశ్రామిక వేత్త పాండురంగ ప్రసాద్ మాట్లాడుతూ జీవో









నెంబర్ 5 ను తీసుకొని వచ్చి 50 ఏళ్ళ నాటి విశాఖలోని ఆటోనగర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక రంగాన్ని నాశనం చేశారన్నారు. పారిశ్రామిక రంగంతో సంబంధం ఉన్న ప్రతిఒక్కరూ ఎన్నికల రోజున తమ కడుపు మంట ఎలా ఉంటుందో చూపించారన్నారు. రామ్ చట్టసభలలోకి వెళ్ళాలి,సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షులు గురునాథం.. మాట్లాడుతూ ప్రారంభంలో బి.వి.రామ్ మాటలు విని నవ్వుకున్నానని అన్నారు. కానీ అతని ప్రభావంతో.. మూడు రాజధానులు అవసరం అంటూ చేసిన 36 వేల గంటల ఉద్యమాన్ని విరమించి.. అమరావతికి జై కొట్టానని అన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన రామ్ చట్ట సభలలోకి వెళ్ళాలని అకాంక్షించారు.జగన్ పరిపాలనలో హిందూ ఆలయాలను ధ్వంసం,శ్రీనివాసా నంద మాట్లాడుతూ.. చరిత్రలో గజనీ మహమ్మద్, ఘోరీ మహమ్మద్ పాలనలో సోమనాథ్ ఆలయం సహా వేలాది హిందూ ఆలయాలను ధ్వంసం చేశారని విన్నాం. కానీ జగన్ పరిపాలనలో మళ్ళీ ఆ విధ్వంసం ప్రత్యక్షంగా చూసామన్నారు,విద్యా శాఖ మంత్రి లోకేష్ ని ఆహ్వానించాలి,నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ బాలమోహన్ దాస్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యా, వైద్యం అందుబాటులో వుండాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖలో 20 మంది మాజీ వీసీలు వున్నారని వారందరితో కలిసి ఒక సభ ఏర్పాటు చేయాలని.. ఆ సభకు విద్యా శాఖ మంత్రి లోకేష్ ని ఆహ్వానించాలని ఎమ్మెల్యే వంశీని కోరారు. ఏ.యూ మాజీ రిజిస్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ ని గద్దె దింపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులలో తెలుగుశక్తి బి.వి.రామ్ ఒకరిని అన్నారు.కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. విశాఖ దక్షిణ నియోజకవర్గానికి యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ లభించారన్నారు. ఆయన ఇప్పటికే సమస్యలను పరిష్కరించే ప్రయత్నం ప్రారంభించారని ప్రస్తావించారు, పాలూరి శేషమాంబ మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వా నికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పారిశ్రామికవేత్తలు, యువత, అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## "కొయ్యూరు"లో 98శాతం పింఛన్ల పంపిణి పూర్తి

### ఎంపీడీఓ లాలం సీతయ్య వెల్లడి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1**

ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లు పంపిణిలో కొయ్యూరు మండలం లో గురువారం సాయింత్రానికి 98 శాతం పూర్తి అయినట్టు మండలాభివృద్ధి అధికారి లాలం సీతయ్య తెలిపారు. మండలం లో ఉన్న 33 పంచాయతీ ల్లో అర్హత కలిగిన 7,688 మందికి అన్ని ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది తో ఈ పింఛన్లు పంపిణి నిర్వహించినట్టు ఎంపీడీఓ తెలిపారు. మిగిలిన 2శాతం అత్యంత మారుమూల నున్న యూ. చీడిపాలెం పంచాయతీ కి చెందిన కొన్ని గ్రామాల్లో వెళ్లినా అందుబాటులో లబ్ధిదారులు లేనందున అవి పంపిణి చేయటం ఆలస్యం అయిందన్నారు. 2 వ తేదీన ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు అందజేసేటట్టు తగిన చర్యలు తీసుకున్నట్టు ఎంపీడీఓ సీతయ్య తెలిపారు. ఈ మండలం లో 98శాతం పింఛన్ల పంపిణికి తగిన సహాయ సహకారం అందించిన సచివాలయం సిబ్బంది కి ఆయన అభినందనలు తెలిపారు.

## భీమవరం చెక్ పోస్టు వద్ద 60 కేజీల గంజాయి స్వాధీనం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 1**

మండలంలోని భీమవరం చెక్ పోస్టు వద్ద 60 కేజీల గంజాయి పట్టుబడిందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు, తమ సిబ్బందితో కలిసి గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా, చింతపల్లి వైపు నుంచి వస్తున్న ఆటోను తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందని చెప్పారు. ఈమేరకు గంజాయితో పాటు వాహనాన్ని, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని, గంజాయిని తరలిస్తున్న చింతపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని ఎస్సై చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ...ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సీఐ పీ.వెంకటరమణ ఆధ్వర్యంలో మండలంలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తల్లిపాల విశిష్టతను వివరించిన సూపర్వైజర్ డి.మోహిని





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు01**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ అసరాడ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి మోహిని ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం వద్ద బిడ్డలకు తల్లిపాల యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు పుట్టిన గంట లోపల తల్లిపాలు పట్టించాలని, ఇది బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని,శిశువు యొక్క ఆరోగ్యాన్ని రక్షిస్తుందని ముర్రు పాలు గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే పాలు పట్టించటం వలన తల్లిపాల ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వటం వలన రక్తస్రావం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల అనుబంధం పెంచుతుందని వివరించారు. ఒకవేళ తక్కువ బరువుతో బిడ్డ జన్మించినప్పుడు ఎక్కువసార్లు తల్లిపాలు కొద్దికొద్దిగా తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, తల్లులు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూజారి పాకల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు01:**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పూజారి పాకలు గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం వద్ద బిడ్డలకు తల్లిపాల యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు పుట్టిన గంట లోపల తల్లిపాలు పట్టించాలని, ఇది బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని,శిశువు యొక్క ఆరోగ్యాన్ని రక్షిస్తుందని ముర్రు పాలు గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే పాలు పట్టించటం వలన తల్లిపాల ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వటం వలన రక్తస్రావం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల అనుబంధం పెంచుతుందని వివరించారు. ఒకవేళ తక్కువ బరువుతో బిడ్డ జన్మించినప్పుడు ఎక్కువసార్లు తల్లిపాలు కొద్దికొద్దిగా తాగించాలని సూచించారు. అనంతరం గర్భవతికి శ్రీమంత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి.వలసమ్మ, కె.రామలక్ష్మి తల్లులు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 95 శాతం మందికి పించన్లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 01:**

జిల్లాలో సాయంత్రం 07.00 గంటల సమయానికి 95.04 శాతం మంది అర్హులైన వారికి ఎన్టిఆర్ భరోసా కింద వృధ్యాప్య, వితంతు, ఒంటరి మహిళ, సికిలిసెల్ అనీమియా, మొదలగు ఫి0చనుదారులకు ఫించన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల0లో 90 శాతం పైగా పంపిణీ జరిగిందని, ఈ రోజు రాత్రికి మరికొంత శాతం పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. మిగిలిన వారందరికీ రేపు శుక్రవారం నాటికి పించన్ల పంపిణీ పూర్తి చేసి శతశాతం పంపిణీ పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.కాగా, గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గుత్తుల పుట్టు సచివాలయం పరిధిలో గల గుత్తుల పుట్టు గ్రామం సందర్శించారు.ఈ సందర్భంగా సంతారి శ్రీనివాస్ రాజు అనే నాల్గవ తరగతి విధ్యార్ధికి సికెల్ సెల్ అనిమియా పింఛన్ పది వేల రూపాయలు, లకే గున్నమ్మ, లకే అమ్మన్న లకు రూ. 4000 రూ చొప్పున వృద్దాప్య పించను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఫించన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ వి. మురళి, పాడేరు ఏపీఎం ,వివో ఏ,ఈఓపిఆర్డి సచివాలయం సిబ్బంది పాల్గున్నారు.



## మండలంలో 92 శాతం పెన్షన్ల పంపిణీ

### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

### ఉదయాన్నే ఎంపీడీవో క్షేత్రస్థాయిలో పరిశీలన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు1:**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఉదయం నుండే సచివాలయం సిబ్బంది ద్వారా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. సచివాలయం సిబ్బంది నేరుగా పెన్షన్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి పెన్షన్లు ఇవ్వటం జరిగింది.ఇందులో భాగంగా గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో ఉమామహేశ్వరరావు జీకే వీధి 1,2 సచివాలయాల పరిధిలో అలాగే రింతాడా 1,2సచివాలయల పరిధిలో పెన్షన్లు అందించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా పెన్షన్ పంపిణీకి సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సాయంత్రం 8 గంటల వరకు 92శాతం పెన్షన్ల పంపిణీకి చేయటం జరిగిందని తెలిపారు. మిగతా పెండింగ్ పెన్షన్లను శుక్రవారం లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు.

## జర్రెల.. పేరుకే పంచాయతీ

# భవనము లేక చెట్టు నీడలో సమావేశాలు

**పంచాయతీ, అంగన్వాడి, కమ్యూనిటీ భవనాలు లేవు**

**సరైన రోడ్డు సౌకర్యం లేవు**

**పంచాయతీ అభివృద్ధికి వచ్చిన నిధులను వెనక్కి మళ్లించిన వైనం**

**ప్రారంభ దశలో ఆగిన అభివృద్ధి పనులు**

**జర్రెల పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి**







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 01**

పేరుకే పంచాయతీ కానీ ప్రభుత్వ భవనాలు లేవు, గ్రామ సభ పంచాయతీ సమావేశాలు చెట్టు నీడలోనో, ఎవరి యొక్క ఇంట్లోనో జరుపుకోవాల్సిందే. పంచాయతీ కేంద్రంలో పంచాయతీ భవనము, అంగన్వాడి భవనము, సామాజిక భవనాల ఊసే లేదు. పంచాయతీ కేంద్రంలో అధికారులు నాయకులు పర్యటించినప్పుడు ఎవరో ఒక ఇంట్లోనో, చెట్టు క్రిందనో సమావేశం నిర్వహించుకునే గతి ఆపంచాయతీ ప్రజలకు నెలకొంది. మండలంలో 23 పంచాయతీలు ఉంటే 22 పంచాయతీలకు పంచాయతీ భవనాలు ఉన్నాయి గాని మండల కేంద్రానికి ఆమడ దూరంలో ఉండే ఆ పంచాయతీకి పంచాయతీ భవనము లేదు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడచిన ఆ పంచాయతీ ప్రజలకు పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం భవనాలు కరువయ్యాయని ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ తమ పంచాయతీ ప్రజల ఆక్రందనను మీడియాకు తెలుపుతూ ఆవేదనకు గురయ్యారు. వివరాలలోకెళ్ళితే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జర్రెల పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి ఆమడ దూరంలో ఉండే జర్రెల పంచాయితీ కేంద్రంలో పంచాయతీ భవనము నిర్మాణం పూర్తికాక, అంగన్వాడి భవనము, సామాజిక భవనములు లేకపోవడంతో పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆమె తెలిపారు. పంచాయతీ భవనము నిధులు లేమీ తో స్లాబ్ లెవెల్లో నిలిచిన పరిస్థితి నెలకొందని, నిర్మాణ దశలోనే శిధిలావస్థకు చేరే అవకాశాలు ఉన్నాయి అన్నారు. జర్రెల పంచాయతీ కేంద్రంలో గత 76 ఏళ్లుగా పంచాయితీ కార్యాలయం లేకపోవడం పంచాయతీ అభివృద్ధికి నిదర్శనం అని ఆమె అన్నారు. 2017 -18 సంవత్సరాలో పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ స్లాబ్ లెవెల్ వరకు వచ్చి భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంతో అది కాస్త శిధిల వ్యవస్థలో చేరే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. అనేక ప్రభుత్వాలు మారుతున్నప్పటికి మా పంచాయితీ ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం, మౌలిక సదుపాయం కల్పనకు నోచుకోలేదన్నారు. గ్రామ పాలక వర్గ సచివాలయం సిబ్బంది అత్యవసర సమావేశం నిర్వహించు కోవాలన్న పంచాయతీ భవనం లెక చెట్ల క్రిందనో, ఎవరి యొక్క ఇంట్లోనో నిర్వహించుకోవలసి వస్తుందని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, మండల అభివృద్ధి అధికారులు స్పందించి స్లాబ్ లెవెల్ లో నిలిచిపోయిన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గ్రామంలో అంగన్వాడి, సామాజిక భవనాలను నిర్మించాలని, సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ భాగ్యవతి ప్రభుత్వాని కోరారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో వరల్డ్ వెబ్ డే

**కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు లీలా పావని**




**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 1**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ వైడ్ వెబ్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ అధ్యాపకురాలు లీలపావని మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వరల్డ్ వైడ్ వెబ్ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆధునిక కాలం లో సాంకేతిక సమాచారాన్ని సులభంగా పొందవచ్చున్నారు. ఈ వరల్డ్ వైడ్ వెబ్ అందుబాటులోకి వచ్చింది1989 ఆగస్టు ఒకటి అన్నారు. వరల్డ్ వైడ్ వెబ్ అందుబాటులోకి రావడం వలన ప్రతి విషయాన్ని వేగవంతంగా తెలుసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతర్జాల సేవల వలె వరల్డ్ వైడ్ వెబ్ కూడా విద్యార్థులు, ఉద్యోగులకే గాకా ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమణ, నాయక్, నాగేశ్వరరావు, జగదీష్ బాబు, నాని, రవి, సతీష్.శివ, నాగేంద్రబాబు కళాశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### ముంచంగిపుట్టు మండలంలో

## 94 శాతం పెన్షన్ పంపిణి పూర్తి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్**




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 01**

ముంచంగిపుట్టు మండలంలో 18 గ్రామ సచివాలయ పరిధిలో 94 శాతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేశామని ఎంపీడీవో కే కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేశా మన్నారు.18 గ్రామ సచివాలయం పరిధిలో 6287 మంది పెన్షన్ దారులకు గాను 5928 మంది కి పెన్షన్ అందజేసినట్లు ఎంపీడీఓ కిరణ్ కుమార్ తెలిపారు. పెన్షన్ పంపిణీలో విజయవంతంగా పనిచేసిన సచివాలయ సిబ్బందిని అభినందించారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మానవత్వం చాటుకున్న తోటి ఆటో డ్రైవర్లు**



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు01**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని వంచుల పంచాయితీ సిరిబాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జోరంగి టైసన్ ఇటీవల తమ గ్రామంలోని విద్యుత్ దీపాలు అమర్చే కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు షాక్ కొట్టి మృతి చెందడం జరిగింది. జోరంగి టైసన్ తన కుటుంబాన్ని ఆటో నడపడం ద్వారా జీవనోపాధి పొందేవాడు అటువంటి టైసన్ విద్యుత్ షాక్ తో మరణించడంతో తోటి ఆటో డ్రైవర్లు తీవ్ర ఆవేదన చెందారు. నిత్యం తమతో ఎంతో కలివిడిగా కలిసిమెలిసి తిరిగే టైసన్ ఇక లేడు అన్న బాధ పతి ఆటో డ్రైవర్లను కలిసి వేసింది.దీంతో తమ మిత్రుడు జోరంగి టైసన్ కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు.గూడెం కొత్త వీధి,చింతపల్లి మండలంలోని ఆటో డ్రైవర్లు తాము చేసే సేవలోనే కొంత డబ్బులు మినహాయించుకొని అందరూ కలిసి సుమారు 18 వేల రూపాయలు సేకరించి ఎంపీటీసీ సరస్వతి చేతుల మీదుగా జోరంగి టైసన్ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి చింతపల్లి ప్రాంతాలకు చెందిన ఆటో యూనియన్ సభ్యులతో పాటు పసుపులేటి చైతన్య రమణ రామకృష్ణ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కష్టాలు తీర్చండి.. నిమ్మపాడు గ్రామ మహిళలు...

**త్రాగునీటి కోసం పొలాల చెంత ఉన్న ఊటగెడ్డ లను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్న గిరి మహిళలు**



**చింతపల్లి , పెన్ పవర్ ఆగష్టు 1**

త్రాగునీటి కష్టాలు తీర్చండి మహాప్రభో అంటూ నిమ్మపాడు గ్రామ మహిళలు నీటి కోసం పాలకులు, అధికారులను పత్రికా ముఖంగా అభ్యర్థిస్తున్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన కుడుముసారే పంచాయతీకి చెందిన నిమ్మపాడు గ్రామంలో తరతరాలుగా త్రాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదని, వర్షాలు కురిసిన ప్రతి సమయంలో ఊటగెడ్డలు వర్షపు నీటితో కలుషితం కావడమే కాక పొంగి పొర్లే పరిస్థితి ఉందన్నారు. పొలాల సమీపంలో ఊటగెడ్డలు ఉండడం వలన అవి కలుషితం అయిన ప్రతి సందర్భంలోనూ నీటి సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రస్తుతం అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నిమ్మపాడు గ్రామంలో పొలాలు వర్షపు నీటితో నిండి ఉన్నాయని, పొలాల చెంత ఉన్న ఊటగెడ్డలు కలుషితమైనప్పటికీ, పొలాలలో పుష్కలంగా వర్షపు నీరు నిలిచి ఉన్నప్పటికీ గత్యంతరం లేని తామంతా పొలాలు దాటి ఊట నీటిని తెచ్చుకొని తాగవలసిన దుస్థితిలో ఉన్నామన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది అధికారులు వచ్చిపోతున్న మా తలరాతలు మారలేదని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వంలోనైనా తమకు త్రాగునీటి కష్టాలు చేర్చాలని గ్రామస్తులు కోరారు.

## అధికారుల అలసత్వంతో మరణాలు సంభవిస్తే తీవ్ర చర్యలు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 1**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అధికారులు, సిబ్బంది అలసతవంతో మాతా శిశు మరణాలు, మలేరియా మరణాలు సంభవిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని జిల్లా కల్టెకర్ ఎ. ఎన్. దినేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ సిబ్బంది తో నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, యాంటీ మలేరియా యాక్టివిటీసీ జరుగుతున్నా మరణాలు జరుగుతున్నాయని సీనియర్ అధికారులతో విచారణ చేయిస్తామన్నారు. వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడ వలసిన బాధ్యత వైద్యాధికారులు, వైద్య సిబ్బందిపైనే ఉందన్నారు. వైద్య సేవలు అందించడంలో వైఫల్యం చెందితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెలలో గేమ్మలి, హుకుంపేట, గౌరీదేవిపేట లలో జరిగిన మూడు మాతృ మరణాలపై కలెక్టర్ ఆరా తీసారు. అదేవిధంగా శిశుమరణాలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లల మరణాలపై ఆరా తీసిన కలెక్టర్ సకాలంలో సరైన వైద్యం అందక మరణాలు సంభవించినట్లు దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. కీటక జనిత వ్యాదులపై జిల్లా మలేరియా అధికారి కేసులు నోటిపై చేయడం లేదని, సకాలంలో వైద్యం అందిస్తే మరణాలు నివారించ వచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అంతా ఏజన్సీ ప్రాంతమైనప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లా కన్నా తక్కువ మలేరియా కేసులు నమోదు కావటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన కలెక్టర్ మలేరియా స్క్రీనింగ్ పరేక్షలన్నీ సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తద్వారా పోజిటివ్ కేసులను ట్రాక్ చేయడానికి వీలుంటుందని తెలిపారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నందున ప్రతి గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచాలని, ప్రతి శుక్రవారం డ్రై డే గా భావించి నిల్వ నీటిని తొలగించాలని, యాంటి మలేరియా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, ఇంటి బయటనే కాకుండా ఇంటి లోపల కూడా ఫాగింగ్ చేయాలని సూచించారు. సీజనల్ వ్యాదులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, పాతశాలలలో సికిలిసేల్ అనీమియా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దోమల మందు పిచికారీ పనులపై ముందుగానే గ్రామంలో దండోరా వేయించాలని స్పష్టం చేసారు. జ్వరం వచ్చిన రెండు రోజుల్లో రక్తపూతలు సేకరించి వైద్యం అందిస్తే మలేరియా జ్వరాలు నిర్మూలించ వచ్చున్నారు. ఆర్ ఎస్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించిన కలెక్టర్ యాంటీ లార్వల్ ఆపరేషన్లు వరద ప్రభావం ప్రాంతంలో ఎక్కువగా నిర్వహిస్తున్నారని, జిల్లాలో ఇతర లోతట్టు ప్రాంతాలపై కూడా దృ ష్టి పెట్టాలని డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని ఆదేశించారు. మలేరియా హాట్ స్పాట్లను ముందుగానే గుర్తించి జాబితా సిద్దం చేసి ప్రతీ రోజు వైద్యాధికారులు పర్యవేక్షించాలన్నారు. రక్తపరీక్షలు నిర్వహించడం లో నిర్లక్ష్యంగా ఉంటే ఉద్యోగం తొలగింపుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డి. ఎం. ఓ క్షేత్ర స్థాయి పర్యటనలలో గుర్తించిన లోపాలను తనదృష్టికి తీసుకుని రావాలని ఆదేశించారు. సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. హుకుంపేట, జి.కె. వీధి, లంబసింగి, పెదబయలులో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని ప్రత్యేక ద్రుష్టి సారించి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఆసుపత్రుల అభివృద్ధి నిధులు వినియోగించి ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఆసుపత్రుల అభివృద్ధి నిధులు ఖర్చు చేయలేక వెనుకకు పంపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యు అధికారి బి. పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాష, జిల్లా మలేరియా అధికారి తులసి, జిల్లా కేంద్ర ఆసుపత్రి పర్యవేక్షకులు డా.విశ్వామిత్ర, డిసిహెచ్ఎస్ డా.కృష్ణా రావు, జిల్లా నుండి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారఉలు, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ కు తగ్గట్లు విద్యుత్ ఉత్పత్తి చేయండి

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**-జెన్ కో అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం**









**పెన్ పవర్ ఆగస్టు 1, అద్దంకి**

శ్రీశైలం హైడెల్ పవర్ ప్రాజెక్టు ద్వారా డిమాండ్ కు తగ్గట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేయాలని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునే సౌలభ్యం ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం కుడి హైడెల్ పవర్ కేంద్రాన్ని సందర్శించి జన్కో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఒక్క జులై నెలలోనే 100 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని అధికారులు వివరించారు. 7 యూనిట్ల ద్వారా రోజుకు ఎన్ని యూనిట్లు ఉత్పత్తి అవుతోందని అధికారులను విచారంచగా 7 యూనిట్ల ద్వారా రోజుకు 15 నుండి 16 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని మంత్రికి వివరించారు. ఆగస్టులో 250 మిలియన్ యూనిట్లు ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుకున్నామని...వరద ప్రవాహం ఇలాగే కొనసాగినట్లయితే 300 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున ఉత్పత్తిని అనుకున్న స్థాయిలో పెంచాలని మంత్రి సూచించారు. కరెంట్ కోతలు లేని ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచడం పై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారని వివరించారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన మన ప్రభుత్వం రెన్యూబల్ ఎనర్జీకి కీలక ప్రాధాన్యం ఇస్తుందని సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. 2014-2019 మధ్య కాలంలో మిగలు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎలా అవతరించిందో అదే విధంగా మరోసారి ముందడుగు వేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో ఏపీజెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, డైరెక్టర్ సుజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. పుట్టావారిపాలెం లో టిడిపి నాయకులతో మంత్రి రవికుమార్ సమావేశం మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకులకు సూచించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులతో మమేకమై ఉండాలన్నారు. సంతమాగులూరు మండలంలోని పాత మాగులూరు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకుడు జిర్రా వీరయ్య అనారోగ్యంతో బాధపతుండగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు సన్నే పోయిన గురు యాదవ్, గొట్టిపాటి చౌదరిబాబు, దుద్యాల చినగాలయ్య, గుండపనేని సురేష్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# పోలేరమ్మకు మొక్కులు చెల్లించుకున్న అడవిరాజుపాలెం గ్రామస్తులు

### ఘనంగా ముగిసిన పోలేరమ్మ తిరునాళ్ళు -పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి







**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 01**

మండలంలోని అడవిరాజుపాలెం గ్రామంలో గ్రామదేవత పోలేరమ్మ తల్లికి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. పోలేరమ్మను గాజులు, పూలు, వస్త్రాలతో పాటు పొంగళ్లను కూడా గుడికి తీసుకువెళ్లి దేవతకు సమర్పించారు. తిరునాళ్ళు గురువారం చివరిరోజు కావడంతో అడవిరాజుపాలెం గ్రామంలోని ప్రతి ఇల్లు బంధువులు, తెలిసిన వాళ్ళ రాకతో కళకళలాడింది. చివరిరోజు సాయంత్రం ప్రధాన కార్యక్రమము అయిన దేవత బండ్ల కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. బండ్లపై దేవతను ఉంచి పూలతో ఎంతో అందంగా అలంకరించి ఊరేగింపు నడుమ తప్పెట్లు, మేళతాళాలతో దేవత గ్రామంలో పలు వీధుల గుండా ఊరేగింపుగా ప్రయాణించి, చివరగా పోలేరమ్మ గుడికి చేరుకొని , గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి పొలెమ్మకు మొక్కులు చెల్లించడంతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. గ్రామంలో వారు ఒక్కో ఇంటిపేరు గలవారు, ఒక్కో దేవత బండిని కట్టి ఊరేగింపుతో గుడికి వెళ్తారు. తీరునాళ్ళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు కమిటీ సభ్యులతో చర్చించి బండ్లు అన్నీ ఊరేగింపుకు ఒకేసారి వెళ్లకుండా ప్రతి బండికి నెంబర్లు కేటాయించి ఒకరి తరువాత ఒకరు వెళ్లాలా ఆదేశాలు జారీచేశారు.

**తిరునాళ్ళను సందర్శించిన ఎమ్మెల్యే...:** అడవిరాజుపాలెంలో ఎంతో ఉత్సహంగా, భక్తితో సాగుతున్న పోలేరమ్మ తిరునాళ్ళను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలుకగా, ఎమ్మెల్యే ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవత ఎడ్ల బండి ఊరేగింపుతో ఎమ్మెల్యే కూడా ప్రయాణించి, పోలేరమ్మ తల్లిని దర్శించుకొని అందరూ సంతోషంగా ఉండాలని పోలేరమ్మకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు మద్దసాని కృష్ణ, చుండూరు ప్రసాద్, చిత్తారు మల్లికార్జున, మేకల మాల్యాద్రి, సుబ్బారావు, స్థానిక గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## పారుశుద్ధ్య పనులు పర్యవేక్షించిన పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 1**

కనిగిరి నియోజకవర్గం పరిధిలోని సిఎస్ పురం మండలంలోని చంద్రశేఖరపురం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ పర్యవేక్షించారు. గురువారం గ్రామంలో ప్రధాన రహదారులు వెంబడి చెత్తను కార్మికులు తొలగించారు, గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న మట్టి ,చెత్త, తొలగించాలని కార్మికులను ఆదేశించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డుమీద ప్రజలు చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు. వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టామని, డ్రైనేజ్ మురికి నీరు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. పారిశుధ్య కార్యక్రమాల్లో కార్మికులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో టిడిపి నాయకులు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 1**

వృద్ధులకు , వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకటో తేదీని అందటమే ఆనందదాయకమని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. పట్టణంలోని గురువారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పెన్షన్లు లబ్ధిదారులు గం.6.00 లకు 8191 పెన్షన్ లకు గాను 7858 పంపిణీ 95.6 శాతం పూర్తి అయింది . గత ప్రభుత్వంలో సిబ్బంది అధికంగా ఉన్న ఎప్పుడు ఒక్కరోజులో 95 శాతం పెన్షన్ పంపిణీ చేసిన తాకాలాలే లేవు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉదయం 6 గంటల నుండి సచివాలయం సిబ్బందితో కలిసి ఒక్కరోజులో 95 శాతం పెన్షన్ పంపిణీ చేశామని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పిడుగు శీను, వాయునేని రాఘవ, తడికమల్లి సుబ్బారావు, రజిని , పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సంబరాలు జరుపుకుంటున్న పలమనేరు నియోజకవర్గం మాదిగలు





**పలమనేరు ఆగస్టు 01, (పెన్ పవర్):**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుతో 30 సంవత్సరాలుగా వర్గీకరణ జరగాలని అలుపెరుగని పోరాటం చేస్తున్న రాష్ట్ర ఎం. ఆర్.పి.ఎస్.జాతీయ నాయకులు మంద కృష్ణ మాదిగ సూచనలు సలహాల మేరకు గురువారం పలమనేరు మండలం మాదిగలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల పోరాటం ఈరోజు ఫలించిందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అన్ని రాష్ట్రాల్లో కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం మాదిగలు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదట ఈ దేశంలోనే మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన విషయాలను పలమనేరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్తుచేశారు. ఈ 2024లో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ అమలుకు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. ఆయన చాలా సమావేశాల్లో 2024లో కూడా నేను గెలిస్తే ఎస్సీ వర్గీకరణను ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తానని చెప్పడంతో మాదిగ బిడ్డలందరూ కూడా 2024లో ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఈ విషయాలను మాదిగలు దృష్టిలో ఉంచుకొని ఈరోజు మాదిగ బిడ్డలందరూ కూడా అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించి ఆయనకు పూలమాలలు వేసి మాదిగ నినాదాలతో సంబరాలు చేసుకున్నామన్నారు. పలమనేరు నియోజకవర్గ ఎమ్.ఎస్.పి.నాయకులు వెంకటాచలం మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఇందులో సీనియర్ నాయకులు పాండురంగయ్య, కృష్ణన్న,పసల సుబ్రహ్మణ్యం,చిట్టిబాబు,లేపరాజు,సుబ్రహ్మణ్యం,నాగరాజు, హరికృష్ణ,జిల్లా నాయకులు యువరాజు, కరుణానిధి,బాబు, వెంకటేశు ,నాగతో బాటు అన్ని గ్రామస్తుల మాదిగల పాల్గొన్నారు.

## గంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**పలమనేరు ఆగస్టు 01, (పెన్ పవర్)**

గంగవరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రధానవైద్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు1 నుండి 7వ తేదీ దాకా జరగనున్నదని తెలియజేశారు. చిన్నారులకు తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను గూర్చి వారం రోజులపాటు ప్రతి ఒక్క బాలింతకు గర్భవతులకు సవివరముగా తెలియజేయడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది తల్లులు పలు కారణాలు చూపుతూ వారి పిల్లలకు పాలు పట్టించడం లేదని అలా పాలు పట్టించకపోవడం వలన పిల్లలకు కలిగే నష్టాలు తల్లులకు జరిగే నష్టాలను గూర్చి తెలియజేశారు. ప్రధానంగా తల్లిపాలు త్రాగే చిన్నారులకు వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. అలాగే తల్లి చిన్నారుల మధ్య ప్రేమానురాగం పెరుగుతుందని తెలిపారు.పాలు పట్టించకపోవడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ లహరి,హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## 6వ అదనపు జిల్లా జడ్జి పదవీ విరమణ సభ



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 1:**

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఆరో అదనపు జిల్లా జడ్జి కె.పి బాలాజీ గురువారం పదవీ విరమణ చేసిన సందర్భముగా వీడ్కోలు సభ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్ అధ్యక్షత వహించారు. న్యాయవాదులందరూ మాట్లాడుతూ బాపట్లలో పనిచేసిన కాలంలో అనేక కేసులను విచారించి కక్షి దారులకు చట్టపరంగా న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. జిల్లా జడ్జి కె.పి బాలాజీ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులు త్వరితగతి న కేసు విచారించే దానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ సభలో న్యాయవాదులు. భాష, ఎన్.నరసింహారావు, ఆర్. వెంకటేశ్వర్లు, డి. భాస్కర్, కె. అవినాష్, కె. రవిబాబు, ఎం. శ్యామలాదేవి, జి.యస్ నాగ మోహిని, కె. నాగలక్ష్మి, స్టాలిన్, కమల్ కుమార్, సతీష్ రాజా, ఎం. సాంబశివరావు, వీరశేఖర రావు, లేళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని చేసిన బొజ్జల సుధీర్ రెడ్డి



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగష్టు,01**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, భాజాపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఊరందరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి సచివాలయ సిబ్బంది పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఇరువురు ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని బొజ్జల కు తెలిపారు. అనంతరం పట్టణంలోని దర్గావిధి, తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి నందు పర్యటించి ఫించన్ లబ్ధిదారులకు ఫించన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానా లోటు బడ్జెట్లో ఉన్నా అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఫించన్ మూడు వేలనుంచి నాలుగు వేలకు పెంచి ఇవ్వడం జరుగుతోందని ప్రతి నెల సుమారుగా రెండువేల కోట్ల రూపాయలకు పైగా అవ్వతాతలకు, వికలాంగుల, వింతతువులకు ఫించన్ అందించడం జరుగుతోందని అన్నారు. నాడు ఎన్నికల ముందు వాలంటీర్లు లేకపోతే ఫించన్ పంపిణీ చెయ్యలేరని మాయ మాటలు చెప్పి ఫించన్ దారులను బయభ్రాంతులకు గురి వేసారు. అయితే చంద్రబాబునాయుడు ప్రభుత్వం వచ్చాకా గత రెండు నెలలుగా వాలంటీర్ల లేకుండానే లబ్ధిదారులకు ఇంటి వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా ఫించన్ అందించడం జరుగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో కుటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలు అన్ని అమలు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ నాయుడు,కమిషనర్ రమేష్ బాబు,రావిళ్ల మునిరాజ నాయుడు,తెదేపా నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి ధ్యేయం. ఎమ్మెల్యే కావ్య ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ: మంచాల





**కావలి పెన్ పవర్ ఆగస్టు 1**

కావలి పట్టణంలో స్థానిక 31 వ వార్డులో ప్రజల యొక్క సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం కావలి పట్టణంలోని 31వ వార్డు నందు వార్డు ఇంచార్జ మంచాల ప్రసాద్ గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు అనంతరం వారి సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి అని వారితో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉంటే కావాలి నియోజకవర్గ శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తాడని వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సమస్య ఏదైనా ఉన్నప్పటికీ మీరు మాకు తెలియజేసిన ఎడల తెలుగుదేశం సిద్ధంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు గంగి నాయుడు, మద్దసాని మల్లికార్జున, టీఎన్ఎస్ఎఫ్ శివ, వర్ధిని భాస్కర్ ,చల్లా వెంకటేశ్వర్లు, వెంగయ్య, శోభన్, వెల్లంకి వెంకటేశ్వర్లు, గుర్రం సుధాకర్, పద్మ, సుభాషిని, మల్లికార్జున, శ్రీరాములు, మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వేకువజామున ఆరు గంటలకే బాపట్ల జిల్లా కలెక్టర్

# వెంకట మురళి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు నేరుగా అందజేశారు

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 1:**

ఆగస్టు ఒకటో తేదీన వేకువ జామున 6 గంటల కె ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద పెన్షన్ పంపిణీ కార్యక్రమం కలెక్టర్ జె .వెంకట మురళి గారి చేతుల మీదుగా కర్లపాలెం మండలం కర్లపాలెం పంచాయతీ ఇందిరా నగర్ లో ప్రారంభమైంది. మొదటగా కలెక్టర్ ఇందిరా నగర్ లో అర్హులైన లబ్ధిదారులు బి.మార్తమ్మ ఇంటికి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేశారు . అనంతరం షేక్ అత్తా రున్నీసా, తిన్నలూరి సత్యనారాయణ తదితరులకు పింఛన్ నగదును అందజేశారు. అనంతరం కలెక్టర్ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్ నగదును ఏ ఏ అవసరాలకు వినియోగిస్తున్నారు అంటూ కలెక్టర్ లబ్ధిదారుల నుండి ఫీడ్ బ్యాక్ తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేసిన ఈ పెన్షన్ ను కుటుంబ అవసరతల కోసం వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద 24 విభాగాల్లో వారికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సదుపాయం కల్పించిందన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం జూలై మాసం నుండి పింఛన్ దారులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ నగదును ప్రభుత్వ యంత్రాంగం అందజేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల జీవనానికి ఈ పథకం ఎంతో



భరోసా ఇస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో 2,32,045 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు .వీరికి రూ. 96,56,98,000 కోట్లు నగదు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని వివరించారు. లబ్ధిదారులు తమ జీవిత అవసరాలకు ఈ నగదు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దుర్వ్యసనాలు ఉన్న కుటుంబ సభ్యుల కు పెన్షన్ నగదు ఇవ్వవద్దని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా కర్లపాలెం



పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఈగలు దోమలు ముసురుతాయని పంచాయతీ అధికారులు ఏమి చేస్తున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లప్తం వీడి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పి.డి ,బాపట్ల ఆర్డిఓ రవీందర్, డిపిఓ, ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే














**వలేటివారిపాలెం/ లింగసముద్రం పెన్ పవర్, ఆగస్టు 1:**
లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలో, వలేటివారిపాలెం మండలం పోకూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. రెండు చోట్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కందుకూరు సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా లింగసముద్రంలో నాగేశ్వర రావుకి ఘన స్వాగతం పలికిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజల అనంతరం, ఆ ప్రాంతంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు ప్రజలు అభినందనలు తెలిపారు. మధ్యాహ్నం పోకూరు ఎస్సీ కాలనీలో, ఇంటూరి నాగేశ్వరరావు గారు పింఛన్లు అందించడంతోపాటు స్థానికుల కష్టసుఖాలు తెలుసు కున్నారు. అవ్వా తాతలను, కాలనీ వాసులను పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు విచారించారు. లింగసముద్రం మండలంలో 5,332 మంది లబ్ధిదారులకు సుమారుగా 2.22 కోట్ల రూపాయలు, అలాగే వలేటివారిపాలెం మండలంలో 6,652 మంది లబ్ధిదారులకు 2.71 కోట్ల రూపాయల మొత్తాన్ని పింఛన్ల రూపంలో ఈరోజు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. జగన్ లాగా మోసం చేసే ప్రభుత్వం తమది కాదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే నెరవేర్చి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు ఒకేసారి అమలు చేస్తూ, రాష్ట్రాన్ని తిరిగి సంపూర్ణంగా అభివృద్ధి చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని నాగేశ్వరరావు అన్నారు.కందుకూరు నియోజకవర్గంలో కూడా అదే స్ఫూర్తితో ముందడుగు వేస్తున్నామని, ప్రజలకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ఉన్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, వేముల గోపాలరావు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముళ్ళమూడి మాల్యాద్రి, గాలంకి ప్రసాద్, జనసేన నాయకులు కొణిదల శ్రీనివాసులు, నాయకులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, గురజాల బెంజిమెన్, నాగభూషణం, ఎండ్లూరి దానియేల్, పర్రె రామారావు, సోమినేని వెంకటరావు, ఘట్టమనేని వీరమ్మ, బొల్లినేని నరసింహం, అడపా రంగయ్య, అడపా నరసయ్య, బింకం శేషయ్య, అర్ధాకుల బాబు, దేవకి సుబ్రహ్మణ్యం, చిరుతోటి బాలకోటయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, మద్దెల రామారావు, షేక్ నాయబ్ రసూల్, సోంపల్లి మనోహర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కెరీర్ 360 జాతీయ మ్యాగజైన్ ఎడిటర్ "ప్రకాశంకు" ప్రశంసలు



CAREERS360
A Career is a Life

INDIA'S BEST ENGINEERING INSTITUTES 2024

After evaluating the quality of students, faculty, learning engagement, infrastructure, graduate outcomes, placements, diversity and research output, we are pleased to announce that

Prakasam Engineering College, Prakasam

Has been rated
AAA+
making it one of the best engineering institutes in the country in 2024.

MAHESHWER PERI
EDITOR, CAREERS360

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 1:**
ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి మరో అపూర్వ గౌరవం దక్కింది.కెరీర్ 360 జాతీయ మ్యాగజైన్ నిర్వహించిన ఒక సర్వేలో కాలేజీకి ఏ ఏ ఏప్ల గ్రేడ్ కు అర్హత సాధించినట్లు ఎడిటర్ పి.మహేశ్వర్ గురువారం ఒక లేఖ ద్వారా వెల్లడించారు. విద్యార్థుల చేరిక, ఫలితాలు, పరిశోధనావకాశాలు, ఎంప్లాయిమెంట్, ప్రాథమిక వనరులు, సీనియర్ ఫ్యాకల్టీ తదితర పరిశీలనలతో ఈ గ్రేడ్ ను ఇచ్చినట్లు ఆయన ఆ లేఖలో వివరించారు.ఈ మేరకు మ్యాగ్జైన్ సంపాదకవర్గం ప్రశంసా పత్రాన్ని కూడా అందజేసిందని రామయ్య చెప్పారు.2022 నుండి ఇప్పటివరకు డిగ్రీ తీసుకుంటున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ పత్రం అందేలా చేసిన ప్రణాళికలు విజయవంతమవుతున్నామని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ఈ ఏడాది అడ్మిషన్లలో జిల్లా పట్టణ కాలేజీలకు దీటుగా అగ్రభాగాన నిలిచామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ కోదండ రామస్వామి ఆలయంకు మహా న్యూస్ వంశీ వితరణ



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 1**
మండలంలోని విక్కిరాల పేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న శ్రీ కోదండ రామ ఆలయ నిర్మాణం కొరకు భక్తులు తమ వంతు సాయంగా విరాళాలు ప్రకటిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గోపాలకృష్ణ అభ్యర్ధన మేరకు ప్రముఖ మహా న్యూస్ ఛానల్ ఎండి మారెళ్ళ వంశీకృష్ణ ఆలయ నిర్మాణం కొరకు రు.1,00,116/- లు నగదును గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కోదండ రామస్వామి ఆశీస్సులు వంశీకి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంశీ కు కమిటీ సభ్యులు గంగవరపు వెంకటరావు కొత్తపల్లి సురేష్ బాబు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


## నేడు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి రామాయపట్నం పోర్టు సందర్శన



**కందుకూరు పెన్ పవర్,ఆగస్టు 1**
రాష్ట్ర రహదారులు, భవనములశాఖ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం రామాయపట్నం పోర్టును సందర్శించనున్నారు. ఈనెల 2వ తేదీ ఉదయం 11.30 గంటలకు మంత్రితో పాటు ఆ శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, మారిటైం బోర్డు సిఇవో సివి ప్రవీణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇతర అధికారులతో కలిసి రామాయపట్నం పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు రామాయపట్నం పోర్టు నుంచి బయలుదేరి 2.45 గంటలకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తారు. అనంతరం అక్కడ నుంచి విజయవాడ వెళతారు.

## వర్ల రామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మోషే

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 1**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పుట్టినరోజు సందర్భంగా విజయవాడ నగరంలోని విద్యాధరపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. రామయ్యకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్ , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు , ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర , గౌడపేరు ప్రసాద్ రావు , కసుకుర్తి నవరత్నం , గౌడపేరు అనిల్ , ఉలవపాడు మండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనందరావు , కట్టా శ్రీనివాసులు , ఐనంపూడి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం

### సంక్షేమం, అభివృద్ధి సామాజిక భద్రత ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి స్వామి








**సింగరాయకొండ, పెన్ పవర్ ఆగస్టు 1:**
ప్రజల ఆకాంక్షలు అభివృద్ధి సంక్షేమం, సామాజిక భద్రత ప్రభుత్వ ప్రాధాన్యతని దానిలో భాగంగానే రికార్డు స్థాయి లో పింఛన్ ల పంపిణీ కార్యక్రమం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సామాజిక భద్రత పింఛన్ ల పంపిణీ లో భాగంగా ఆయన కొండపి నియోజకవర్గం పాకల గ్రామ పంచాయితీ లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ లు పంపిన చేశారు. ఈ సందర్భంగా పాకల గ్రామం లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. పింఛన్ ల పంపిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చడం లో భాగంగా పింఛన్ లు నాలుగు వేలకు పెంచడం జరిగిందని పెంచిన మేరకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలుగు దేశం వస్తే సామాజిక భద్రత పింఛన్ లు సకాలం లో ఇవ్వలేదని చేస్తున్న తప్పుడు ప్రచారానికి పింఛన్ లు లబ్ది దారులకు ఇంటింటికి వెళ్లి అందజేస్తుంటే దిమ్మతిరుగు తుందన్నారు. ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఆరు హామీలు అమలు లో చిత్తశుద్ధి తో ముందుకు సాగుతుందన్నారు.విద్వంసం నాటి ప్రభుత్వ, వై సి పి నినాదం అయితే అభివృద్ధి సంక్షేమం సామాజిక భద్రత ఎన్ డి ఎ నినాదం అన్నారు. పాఠశాలలో తరగతి గదులు, విద్యార్థుల వంట గదులు, మరుగు దొడ్లు, లేకుండా పోవడమే నా వారు చెప్పిన నాడు నేడా అని మంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఒంగోలు ఆర్డీవో, సింగరాయకొండ మండల అధికారులు, టి డి పి కొండపి నియోజక వర్గ సమన్వయ కర్త అడక స్వాములు, సింగరాయకొండ మండల, పాకల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యస్సి వర్గీకరణ పై అభినందనయమైన సుప్రీం తీర్పు -షాలెం రాజు


**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు 1:**
రిజర్వేషన్లు వర్గీకరణ రాష్ట్ర పరిధిలో చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం ఎంతో అభినందనీయమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు వెలువడించడం పట్ల వేమూరులో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షాలేం రాజు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 30 ఏళు గా మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారన్నారు, సుప్రీంకోర్టు వెలవరించి న తీర్పుతో మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరుతుందన్నారు. టిడిపి నాయకుడు య ల్లమాటి రాజేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చొరవతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు న్యాయం చేకూరిందన్నారు.దీని ద్వారా ఎస్సీ ఉపకులాలవా రందరికీ న్యాయం చేకూరుతున్నదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల స్ఫూర్తితో అందరికీ సమన్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాణసంచా పేల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో బందెల సురేష్,కూచిపూడి సుబ్బారావు,పచ్చి గళ్ళ అనిల్,దేవరాజ్, పల్లెకోన ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారాయణతో కందుకూరు సబ్ కలెక్టర్ భేటీ

- మంత్రి నారాయణ, కమిషనర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి
- మంత్రికి పూలమొక్కను అందచేసిన సబ్ కలెక్టర్





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 1**
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌లతో కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోవారిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారాయణకి విద్యాధరి పూలమొక్కను అందచేశారు. అనంతరం ఇరువురు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## పింఛన్ పంపిణీ చేసిన కటారి ఢిల్లీ నాయుడు

**పెన్‌పవర్ - పిచ్చాటూరు,ఆగస్టు 01**
పిచ్చాటూరు టీచర్స్ కాలనీ, ఎస్టి కాలనీ లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే కోనేటి అదిములం ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు కటారి ఢిల్లీ నాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక లోటుతో రాష్ట్ర ఖజానా ఉన్న ఈ సమయంలో కుడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి నెల ఫించన్ కోసం రెండు వేల కోట్ల కు పైగా ఫించన్ లబ్ధిదారులకు ప్రతినెల పంపిణీ చెస్తు బడుగుబలహీన వర్గల ప్రజల ఆత్మభందువుగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ధరణి నాయకులు పాల్గొన్నారు.

